News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక


Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :72 | ఖమ్మం | మంగళవారం, ఏప్రిల్ 29, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# కేసీఆర్ అక్కసు వెళ్లగక్కిండు

నేను సీఎం అయిన రోజే ఆయన గుండె పగిలింది



- నాకు రాహుల్ గాంధీకి మధ్య మంచి రిలేషన్ ఉంది
- కేసీఆర్.. పిల్లలను అసెంబ్లీకి ఎందుకు పంపిస్తుండు
- ఆపరేషన్ కగార్ పై జాతీయ స్థాయిలో చర్చ జరగాలె
- ప్రపంచంలో ఇందిరాగాంధీకి మించిన యోధురాలు లేరు
- కాంగ్రెస్ సర్కారు తెచ్చిన స్కీలు ఏ రాష్ట్రంలోనూ లేవు
- మీడియాతో చిట్ చాట్ లో సీఎం రేవంత్ రెడ్డి

**నమ్ముకు న్నోళ్లను మరువ**

కొంత మంది అధికారుల పని తీరు తెలిసినా, అవసరం ఉన్న కారణంగా వారి సేవలను కొనసాగించాల్సి వస్తోందన్నారు. కలెక్టర్ల మార్పు వేరే విషయమని, అవసరమైన మార్పులు చేసుకుంటామని రేవంత్ రెడ్డి వివరించారు. తనను నమ్ముకున్న వారిని ఎప్పటికీ మర్చిపోనని, వారిలో ఒకరైన దయాకర్‌కు ఎమ్మెల్సీ పదవి వచ్చిందని చెప్పారు. ఓపికగా ఉన్న వారికే తన నుంచి బాధ్యతలు వస్తాయని అన్నారు.

వివరాలు 2లో..



## సోనియా గాంధీ కాళ్లు కేసీఆర్ మొక్కారు

**కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు**

- సోనియా గాంధీ చొరవతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందన్న మంత్రి
- కేసీఆర్ పదేళ్ల పాలనలో రూ.10 లక్షల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపణ
- అవినీతికి పాల్పడిన కొందరు జైలులో, మరికొందరు అమెరికాలో ఉన్నారని వ్యాఖ్య
- నల్గొండ నేతలు సంకల్పిస్తే ఎల్కతుర్తి సభ కంటే పెద్ద సభ నిర్వహిస్తామని ధీమా

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకొని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తమ పార్టీ అగ్రనాయకురాలు సోనియా గాంధీ కాళ్లు మొక్కిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ ఏర్పాటు క్రెడిట్ పూర్తిగా సోనియా గాంధీదేనని, కేసీఆర్ పాలన అవినీతిమయంగా సాగిందని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో సోనియా గాంధీ కీలక పాత్ర పోషించారని

వివరాలు 2లో..

ఏపీ నుంచి రాజ్యసభ రేసులో మంద కృష్ణ మాదిగ,

## అన్నామలై, స్మృతి ఇరానీ?

- విజయసాయిరెడ్డి రాజీనామాతో ఏపీలో రాజ్యసభ స్థానం ఖాళీ
- మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు నామినేషన్ల గడువు ముగింపు
- ఇంకా ఖరారు కాని కూటమి తరపున అభ్యర్థి... కొనసాగుతున్న ఉత్కంఠ
- చంద్రబాబు... మందకృష్ణ పేరు సిఫార్సు చేసినట్లు సమాచారం
- ప్రచారంలో అన్నామలై, స్మృతి ఇరానీ పేర్లు కూడా!

వివరాలు 2లో..



పద్మభూషణ్ అవార్డును

## అందుకున్న బాలకృష్ణ



- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డును అందుకున్న బాలయ్య
- సినీ రంగానికి, సమాజానికి అందించిన సేవలకు గుర్తింపుగా పద్మభూషణ్ పురస్కారం
- ఈ కార్యక్రమానికి హాజరైన బాలకృష్ణ కుటుంబ సభ్యులు

వివరాలు 2లో..

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

## కేటీఆర్‌కు గాయం

- జిమ్‌లో వర్కౌట్ చేస్తుండగా గాయం
- సోషల్ మీడియా వేదికగా స్వయంగా వెల్లడించిన కేటీఆర్
- వైద్యుల పర్యవేక్షణలో కోలుకుంటున్నట్లు వెల్లడి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వల్పంగా గాయపడ్డారు. హైదరాబాద్‌లోని ఒక జిమ్‌లో వ్యాయామం చేస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ విషయాన్ని కేటీఆర్ స్వయంగా సామాజిక మాధ్యమం 'ఎక్స్' ద్వారా వెల్లడించారు.రోజూవారీ వ్యాయామంలో భాగంగా జిమ్‌లో వర్కవుట్

వివరాలు 2లో..



## బీఆర్ఎస్ సభలో జనం కంటే.. విస్కీ బాటిళ్లే ఎక్కువ కనిపించినయ్



కేసీఆర్ విమర్శలకు టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చా రు. బీఆర్ఎస్ సభలో జనం కంటే ఎక్కువ విస్కీ బాటిళ్లే కనిపించా య న్నారు. బీఆర్ఎస్ సభకు మహిళలు ఎవరూ రాలేదన్నారు. తక్కువ కాలం లో ఎక్కువ అవినీతి చేసింది కేసీఆర్ ఫ్యామిలీనే అని చెప్పారు. కేసీఆరే తెలంగాణకు మొదటి విలన్ అని అన్నారు మహేశ్. తెలంగాణను కేసీఆర్ కోలుకోకుండా గట్టి దెబ్బతీశారని ఫైర్ అయ్యారు. ప్రభుత్వంపై అక్కసుతోనే కేసీఆర్ విమర్శలు చేశారు. సోనియాగాంధీని విమర్శించే స్థాయి కేసీఆర్ కు లేదు. కేసీఆర్ ఒక్కరు పోరాడితే తెలంగాణ రాలేదు. దొంగ పాస్ పోర్టులతో జనాన్ని విదేశాలకు పంపిన విషయం మర్చిపోయావా? కేసీఆర్. గతంలో మీ అంబాసిడర్ కార్లలో

వివరాలు 2లో..

## ఏపీ న్యాయ సేవా అధికార సంస్థ సభ్య కార్యదర్శిగా జడ్జి హిమ బిందు... జీవో జారీ

- డిప్యుటేషన్ ప్రాతిపదికన సేవలు అందించనున్న జడ్జి హిమ బిందు
- హైకోర్టు రిజిస్ట్రార్ (విజిలెన్స్) సూచనల మేరకు ప్రభుత్వ ఉత్తర్వులు
- గతంలో చంద్రబాబును రిమాండ్ కు పంపింది ఈ న్యాయమూర్తే!



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ (APSLSA) సభ్య కార్యదర్శి (మెంబర్ సెక్రటరీ) గా బి. సత్య వెంకట హిమ బిందును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నేడు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆమె విజయవాడలోని ఎస్పీఈ, ఏసీబీ కేసుల విచారణ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తిగా, మూడవ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జిగా

వివరాలు 2లో..

## ఆ ఇద్దరికీ సీఎం అయ్యే అర్హత ఉంది



సీఎం పదవిపై మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఉమ్మ డి నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు ముఖ్యమంత్రి అయ్యే అర్హత ఉందన్నారు. మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిల నాయకత్వంలో జిల్లాలోని పెండిం గ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేసుకుంటున్నామని చెప్పారు. నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో అదనపు బ్లాక్ భవన నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమంలో రాజగోపాల్ రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే తాము

వివరాలు 2లో..

భారత్-ఫ్రాన్స్ మధ్య 26 రఫేల్ యుద్ధ

## విమానాలకు ఒప్పందం

- భారత్-ఫ్రాన్స్ మధ్య రూ.63,000 కోట్ల విలువైన రక్షణ ఒప్పందం
- భారత నౌకాదళం కోసం 26 రఫేల్ మెరైన్ యుద్ధ విమానాల కొనుగోలు
- స్వదేశీ విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ నుంచి కార్యకలాపాలు
- 37 నుంచి 65 నెలల్లో విమానాల డెలివరీ పూర్తి



భారత నౌకాదళ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచే దిశగా కీలక ముందడుగు పడింది. ఫ్రాన్స్ నుంచి 26 రఫేల్ మెరైన్ (Rafale Marine) యుద్ధ విమానాలను కొనుగోలు చేసేందుకు ఇరు దేశాల మధ్య సోమవారం మెగా ఒప్పందం కుదిరింది. సుమారు రూ.63,000 కోట్ల విలువైన ఈ ఒప్పందంపై భారత రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్, ఫ్రాన్స్ ప్రతినిధులు సంతకాలు చేశారు.

వివరాలు 2లో..

## ఏపీలో నామినేటెడ్ పోస్టుల భర్తీ పూర్తి



- రాష్ట్రంలో పలు నామినేటెడ్ పోస్టుల భర్తీ
- 10 జిల్లాలకు డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్ల నియామకం
- ఖరారు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియను చేపట్టింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు 10 జిల్లాలకు సంబంధించి జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు (డీసీసీబీ), జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) చైర్మన్ల నియామకాలను ఖరారు చేశారు.

వివరాలు 2లో..

## ప్రణాళికాబద్ధంగా సాగాల్సిన అమరావతి నిర్మాణానికి గండి కొట్టారు

- మంగళగిరి మండలం బేతపూడిలో జనసేన రచ్చబండ కార్యక్రమం
- మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిథిగా హాజరు
- అమరావతి నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టీకరణ
- గత ప్రభుత్వ విధానాలపై మంత్రి విమర్శలు
- అమరావతి అభివృద్ధిలో రైతులకు భాగస్వామ్యం కల్పిస్తామని హామీ



అమరావతి రాజధానిని అభివృద్ధి పథంలో నడిపించేందుకు తమ కూటమి ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో ఉందని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి, జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

వివరాలు 2లో..

# కేసీఆర్ గుండె ఆనాడే పగిలింది

హైదరాబాద్: నిన్నటి ఎల్కతుర్తి సభలో మాజీ సీఎం కేసీఆర్ అక్కసు వెళ్లగక్కారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తాను ముఖ్యమంత్రి అయిన రోజు నుంచే ఆయన గుండె పగిలిందని చెప్పారు. నక్సల్స్ తో శాంతి చర్చలపై డిస్కషన్ కోసం మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డితో రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అనంతరం ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న అనర్ధాలకు కేసీఆర్ బాధ్యత వహించాలని, రాష్ట్ర ఖజానాను లూటీ చేసింది కేసీఆర్ ని ఆయన మండిపడ్డారు. ఆయన స్పీచ్ అంతా అక్కసుతో నిండి ఉందని విమర్శించారు. కేసీఆర్ సభకు అవసరమైనన్ని బస్సులు సమకూర్చామని చెప్పారు. గతంలో ఖమ్మంలో రాహుల్ గాంధీ సభకు బస్సులు ఇవ్వలేదని గుర్తు చేశారు. తనకు రాహుల్ గాంధీకి మధ్య మంచి రిలేషన్ ఉందని, దీనిని ఎవరూ నమ్మాల్సిన అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. ప్రపంచంలో ఇందిరాగాంధీని మించిన యోధురాలు లేరని అన్నారు. ఒక దేశాన్ని ఓడించిన ఘన చరిత్ర ఇందిరాగాంధీదేనని అన్నారు. కేసీఆర్, మోదీ వాళ్ల వాళ్ల అవసరాలకు అనుగుణంగా మాట్లాడుతారని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చినన్ని స్కీంలు ఏ రాష్ట్రంలో అమల్లో లేవని అన్నారు. మాట్లాడితే కేసీఆర్ పిల్లగాళ్లు అని కేటీఆర్, హరీశ్ ను అంటున్నారని, అలాంటప్పుడు వాళ్లనే ఎందుకు అసెంబ్లీకి పంపిస్తున్నారని ప్రశ్నించారు. నిన్నటి కేసీఆర్ స్పీచ్ లో పసలేదని అన్నారు.

**ఆపరేషన్ కగార్ జాతీయ విధానం**

మావోయిస్టులతో శాంతి చర్చలపై సీఎ రేవంత్ రెడ్డి స్పందిస్తూ దీనిపై జాతీయ విధానం తీసుకోవాల్సి ఉందని అన్నారు. గతంలో శాంతి చర్చలు జరిగినప్పుడు అనుసరించిన విధానాన్ని అధ్యయనం చేస్తామని వివరించారు. దీనిపై కేకే, జానారెడ్డి, దిగ్విజయ్ సింగ్ తో చర్చించినట్టు రేవంత్ రెడ్డి తెలిపారు.

## భారత్-ఫ్రాన్స్ మధ్య 26 రఫేల్ యుద్ధ విమానాలకు ఒప్పందం

- మొదటి పేజి తరువాయి

ఈ కార్యక్రమంలో నేవీ వైస్ చీఫ్ అడ్మిరల్ కె. స్వామినాథన్ కూడా పాల్గొన్నారు.ప్రభుత్వం-ప్రభుత్వం మధ్య (G2G) కుదిరిన ఈ ఒప్పందం ప్రకారం, భారత నౌకాదళానికి 22 సింగిల్ సీట్ రఫేల్-ఎం జెట్స్, నాలుగు ట్విన్ సీట్ శిక్షణ విమానాలు అందనున్నాయి. ఈ యుద్ధ విమానాలు ప్రధానంగా స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ పై నుంచి తమ కార్యకలాపాలను నిర్వహిస్తాయి. కొద్ది రోజుల క్రితమే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (CCS) ఈ ఒప్పందానికి ఆమోదం తెలిపింది.ఒప్పందంలో భాగంగా విమానాలతో పాటు కొన్ని రకాల ఆయుధాలు, సిమ్యులేటర్లు, సిబ్బందికి శిక్షణ, ఐదేళ్ల పాటు పనితీరు ఆధారిత లాజిస్టిక్స్ సహకారం కూడా ఫ్రాన్స్ అందించనుంది. ఒప్పందం విలువలో ప్రాథమికంగా 15 శాతం మొత్తాన్ని భారత్ చెల్లించనుంది. మొత్తం 26 విమానాల డెలివరీ ప్రక్రియ 37 నెలల నుంచి 65 నెలల మధ్య పూర్తవుతుందని, 2031 నాటికి అన్ని జెట్స్ నౌకాదళానికి అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు.

సముద్ర లక్ష్యాలపై దాడులు, వాయు రక్షణ, నిఘా వంటి బహుళ ప్రయోజనకరమైన ఈ 4.5వ తరం రఫేల్ యుద్ధ విమానాలు అణ్వాయుధాలను ప్రయోగించగల సామర్థ్యాన్ని కూడా కలిగి ఉన్నాయి. ఈ జెట్స్‌లో 70 కిలోమీటర్ల పరిధి గల ఎక్సోసెట్ ఏఎం39 యాంటీ-షిప్ మిస్సైళ్లు, 300 కిలోమీటర్లకు పైగా దూరంలోని లక్ష్యాలను ఛేదించగల స్కాల్ప్ గగనతలం నుంచి భూమి పైకి ప్రయోగించే క్రూయిజ్ క్షిపణులు, 120-150 కిలోమీటర్ల పరిధిలో శత్రు విమానాలను ఎదుర్కోగల అత్యాధునిక మెటియోర్ ఎయిర్ టు ఎయిర్ క్షిపణులను కూడా అమర్చనున్నారు. 2022లో నౌకాదళం నిర్వహించిన విస్తృత స్థాయి పరీక్షల్లో అమెరికాకు చెందిన ఎఫ్/ఏ-18 సూపర్ హార్నెట్ కన్నా ఫ్రెంచ్ రఫేల్-ఎం మెరుగైన ప్రదర్శన కనబరిచింది. ఇప్పటికే భారత వైమానిక దళం (IAF) 36 రఫేల్ జెట్స్‌ను వినియోగిస్తుండటంతో లాజిస్టిక్స్, విడిభాగాలు, నిర్వహణలో సౌలభ్యం కూడా రఫేల్-ఎం ఎంపికకు కలిసొచ్చింది.ప్రస్తుతం నౌకాదళం వద్ద రష్యా నుంచి 2009 తర్వాత కొనుగోలు చేసిన 45 మిగ్-29కె యుద్ధ విమానాల్లో

సుమారు 40 మాత్రమే ఉన్నాయి. ఇవి ఐఎన్ఎస్ విక్రమాదిత్య, ఐఎన్ఎస్ విక్రాంత్ విమాన వాహక నౌకల నుంచి పనిచేస్తున్నాయి. అయితే, మిగ్-29కె విమానాలు తరచూ నిర్వహణ సమస్యలు, సేవల లభ్యత లోపాలతో ఇబ్బంది పడుతున్నాయి. మరోవైపు, స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేస్తున్న ట్విన్ ఇంజిన్ డెక్ బేస్డ్ ఫైటర్ (TEDBF) పూర్తి స్థాయిలో అందుబాటులోకి రావడానికి మరో దశాబ్దం పట్టే అవకాశం ఉండటంతో, మధ్యంతర చర్యగా ఈ 26 రఫేల్-ఎం జెట్స్ కొనుగోలు చేయాలని నౌకాదళం నిర్ణయించింది. ఈ కొత్త యుద్ధ విమానాల చేరికతో హిందూ మహాసముద్రంలో భారత నౌకాదళ పటిష్టత మరింత పెరగనుంది.

## ప్రణాళికాబద్ధంగా సాగాల్సిన అమరావతి నిర్మాణానికి గండి కొట్టారు

- మొదటి పేజి తరువాయి

రాజధాని కోసం రైతులు చేసిన త్యాగాల పునాదిపైనే కూటమి ప్రభుత్వం ఏర్పడిందని ఆయన అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం బేతపూడి గ్రామంలోని రామాలయం సెంటర్ వద్ద రావి చెట్టు కింద జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'రచ్చబండ' కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. కేవలం ప్రశ్నించడమే కాకుండా, ప్రజల సమస్యలను పరిష్కరించే స్థాయికి జనసేన పార్టీ చేరుకుందని తెలిపారు. అమరావతి రాజధాని నిర్మాణాన్ని గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, మూడు రాజధానుల పేరుతో రైతులను, ప్రజలను మోసం చేసిందని ఆయన ఆరోపించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ నిర్ణయాల వల్ల రాష్ట్రం తిరోగమనం పట్టిందని, ప్రణాళికాబద్ధంగా సాగాల్సిన అమరావతి నిర్మాణానికి గండి కొట్టారని విమర్శించారు. అమరావతి రాజధాని లేకపోతే రాష్ట్ర ప్రజలకు ఒక గుర్తింపు, చిరునామా లేకుండా పోతుందని ఆయన అభిప్రాయపడ్డారు.అమరావతిని పునర్నిర్మించే ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నామని మంత్రి వివరించారు. సీఆర్డీఏ పరిధిలోని 29 గ్రామాల్లో రహదారులు, భవనాలు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న ప్రతి సమస్యను తెలుసుకొని, వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అమరావతి నిర్మాణానికి భూములిచ్చిన రైతులను అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తామని నాదెండ్ల మనోహర్ భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎర్రబాలెం, బేతపూడి, అయినవోలు గ్రామాల ప్రజలతో పాటు కూటమి పార్టీల నాయకులు, జనసేన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

## ఏపీలో నామినేటెడ్ పోస్టుల భర్తీ పూర్తి

- మొదటి పేజి తరువాయి

**వివిధ జిల్లాల డీసీసీబీ చైర్మన్లుగా నియమితులైన వారు:**

శ్రీకాకుళం: శివల సూర్యనారాయణ, విజయనగరం: కిమిడి నాగార్జున, విశాఖపట్నం: కోన తాతారావు, గుంటూరు: మాకినేని మల్లికార్జునరావు, కృష్ణా: నెట్టెం రఘురాం, నెల్లూరు: ధనుంజయ రెడ్డి, చిత్తూరు: అమ్మస రాజశేఖర్ రెడ్డి, అనంతపురం: కేశవ రెడ్డి, కర్నూలు: డి. విష్ణువర్ధన్ రెడ్డి, కడప: సూర్యనారాయణ రెడ్డి

**వివిధ జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్లుగా నియమితులైన వారు:**

శ్రీకాకుళం: చౌదరి అవినాష్, విశాఖపట్నం: కోట్ని బాలాజీ, విజయనగరం: గొంప కృష్ణ, గుంటూరు: వర్తనం హరిబాబు, కృష్ణా: బండి రామకృష్ణ, నెల్లూరు: జి. నాగేశ్వరరావు, చిత్తూరు: సుబ్రహ్మణ్యం నాయుడు, అనంతపురం: నెట్టం వెంకటేశ్వరులు, కర్నూలు: నాగేశ్వర యాదవ్, కడప: ఎర్రగొండ్ల జయప్రకాశ్,

ఈ నియామకాలతో కీలకమైన సహకార రంగ సంస్థలకు కొత్త అధిపతులు వచ్చినట్లయింది. ప్రభుత్వం త్వరలోనే మరిన్ని నామినేటెడ్ పోస్టులను కూడా భర్తీ చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు గాయం

- మొదటి పేజి తరువాయి

చేస్తుండగా తాను గాయపడినట్లు కేటీఆర్ తెలిపారు. దీంతో వైద్యులను సంప్రదించగా, వారు కొన్ని రోజుల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం తాను వైద్యుల పర్యవేక్షణలో కోలుకుంటున్నానని కేటీఆర్ తన పోస్టులో వివరించారు. గాయం నుంచి త్వరగా కోలుకొని, వీలైనంత త్వరగా తన రోజువారీ కార్యక్రమాల్లో పాల్గొంటానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## హోటల్ బెడ్ కింద ఆగంతుకుడు... ఓ పర్యాటకురాలికి భయానక అనుభవం!

అత్యంత సురక్షితమైన దేశాల్లో ఒకటిగా పేరుపొందిన జపాన్‌లో ఓ విదేశీ మహిళా యాత్రికురాలికి ఊహించని, భయానక అనుభవం ఎదురైంది. థాయ్‌లాండ్‌కు చెందిన నటాలిసి తక్సిసి అనే సోలో ట్రావెలర్, తాను బస చేస్తున్న హోటల్ గదిలోని మంచం కింద ఓ గుర్తుతెలియని వ్యక్తి దాక్కుని ఉండటాన్ని చూసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ అనుభవంతో తన జపాన్ పర్యటన పీడకలగా మారిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

వివరాల్లోకి వెళితే, నటాలిసి తక్సిసి తన జపాన్ పర్యటనలో భాగంగా ఓ హోటల్‌లో గదిని అద్దెకు తీసుకున్నారు. గదిలోకి వెళ్లిన కాసేపటికి అనుమానం వచ్చి చూడగా, మంచం కింద ఓ వ్యక్తి నక్కి ఉండటం గమనించారు. ఆమె కేకలు వేయడంతో ఆ వ్యక్తి అక్కడి నుంచి పారిపోయాడు. భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిచ్చే జపాన్‌ను ఎంచుకుంటే ఇలాంటి ఘటన జరగడం తనను తీవ్రంగా కలచివేసిందని తక్సిసి తెలిపారు. హోటల్‌లో కీ కార్డ్ యాక్సెస్ సిస్టమ్ ఉన్నప్పటికీ, ఆ వ్యక్తి గదిలోకి ఎలా ప్రవేశించగలిగాడనేది అంతుచిక్కడం లేదు.

ఈ సంఘటన అనంతరం నటాలిసి వెంటనే హోటల్ సిబ్బందికి ఫిర్యాదు చేయగా, వారు పోలీసులను అప్రమత్తం చేశారు. అయితే, ఆ తర్వాత కూడా ఆమెకు పలు ఇబ్బందులు ఎదురయ్యాయి. హోటల్ ప్రాంగణంలోని సీసీటీవీ కెమెరాలు పనిచేయడం లేదని సిబ్బంది చెప్పడం గమనార్హం. ఈ భయానక అనుభవం తర్వాత కూడా హోటల్ యాజమాన్యం తాను చెల్లించిన పూర్తి మొత్తాన్ని వాపసు ఇచ్చేందుకు నిరాకరించిందని ఆమె వాపోయారు. ఘటనకు సంబంధించి పోలీసుల నుంచి రిపోర్ట్ కాపీని పొందడం కూడా కష్టంగా మారిందని తెలిపారు. పోలీసులు గదిని తనిఖీ చేయగా, అక్కడ ఓ పవర్ బ్యాంక్, యూఎస్‌బీ కేబుల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆ రాత్రికి ఆమె వేరే హోటల్‌కు మారినప్పటికీ, ఈ ఘటనపై హోటల్ యాజమాన్యం స్పందించిన తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ మొత్తం ఉదంతాన్ని వివరిస్తూ నటాలిసి ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియో పోస్ట్ చేశారు. "జపాన్‌లోని హోటల్ గదిలో నా మంచం కింద ఓ వ్యక్తిని కనుగొన్నాను. ఇది సురక్షితమైన ఒంటరి పర్యటన అనుకున్నాను. జరిగిన సంఘటనతో అంతా మారిపోయింది. ఏపీఏ హోటల్ కోసం నేను 510 డాలర్లు ఖర్చు చేశాను" అని ఆమె ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు.ఈ వీడియో సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అయింది. నెటిజన్ల నుంచి తీవ్ర స్పందన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా ఒంటరి మహిళా ప్రయాణికుల భద్రతపై పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. "ఈ హోటల్‌ను అన్ని బుకింగ్ ప్లాట్‌ఫామ్‌ల నుంచి నిషేధించాలి" అని ఒకరు వ్యాఖ్యానించగా, "అతని వద్ద పవర్ బ్యాంక్ ఉందంటే, మీరు వచ్చి నిద్రపోయే వరకు వేచి ఉండి, ఏదో చేయడానికి అతను సిద్ధపడి ఉండాలి! మీరు మీ అంతర్ దృష్టిని అనుసరించి తనిఖీ చేయడం మంచిదైంది. మీరు ఇప్పుడు సురక్షితంగా ఉన్నందుకు సంతోషం" అని మరొకరు కామెంట్ చేశారు. జపాన్ సురక్షితమైన దేశమే అయినా, సదరు హోటల్ సురక్షితం కాదని కొందరు అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో జపాన్ పోలీసులతో సంప్రదింపులు జరపాలని, వారు మరింత చొరవ చూపాలని కొందరు సూచించారు. ఈ ఘటన ఒంటరి ప్రయాణికుల భద్రత, హోటళ్లలోని భద్రతా ప్రమాణాలపై అనేక ప్రశ్నలను లేవనెత్తింది.

## ఏపీ న్యాయ సేవా అధికార సంస్థ సభ్య కార్యదర్శిగా జడ్జి హిమ బిందు... జీవో జారీ

- మొదటి పేజి తరువాయి

బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిజిస్ట్రార్ (విజిలెన్స్) అందించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. డిప్యుటేషన్ ప్రాతిపదికన శ్రీమతి హిమ బిందు సేవలను (APSLSA) కు అప్పగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ గౌరవ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ కు ఆమె సేవలను అందుబాటులో ఉంచుతున్నట్లు ప్రభుత్వం తెలిపింది. శ్రీమతి హిమ బిందు (APSLSA) సభ్య కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి ఈ నియామకం అమల్లోకి వస్తుంది. ఈ నియామకానికి సంబంధించి తదుపరి అవసరమైన చర్యలను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ తీసుకుంటారని ప్రభుత్వ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ పేరు మీదుగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇదిలా ఉండగా, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కేసులో చంద్రబాబు నాయుడును రాజమహేంద్రవరం జైలుకు రిమాండ్‌కు పంపింది ఏసీబీ కోర్టు న్యాయమూర్తి సత్యవెంకట హిమబిందు కావడం గమనార్హం.

ఈ క్రమంలో ఆమెను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ (APSLSA) సభ్య కార్యదర్శిగా నియమించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## బీఆర్ఎస్ సభలో జనం కంటే.. విస్కీ బాటిళ్లే ఎక్కువ కనిపించినయ్

- మొదటి పేజి తరువాయి

డీజిల్ పోసుకునేందుకు డబ్బులు కూడా లేవ్. బీఆర్ఎస్ 420 ఫ్రాడ్స్ చేసిందని విమర్శించారు. టీఆర్ఎస్ నుంచి తెలంగాణను తీసేసిన ఘనుడు కేసీఆర్.

కాళేశ్వరం పేరుతో లక్షా 25వేల కోట్లు గోదార్లో పోసినట్టైంది. గజ్జె కట్టిన గద్దర్ ను ఏ విధంగా అవమానపరిచారో మర్చిపోయావా?. రుణమాఫీపై మేం

బహిరంగ చర్చకు సిద్ధం. కుర్చీ ఎక్కకముందు నువ్వు ఎన్ని మాటలు చెప్పావ్. దళిత ముఖ్యమంత్రి హామీ ఏమైంది. మీ హయాంలో ఎన్ని ఉద్యోగాలిచ్చారో సోయి ఉందా?. ఓల్డ్ సిటీని ఇస్తాంబుల్, కరీంనగర్ ను లండన్ చేస్తానన్న హామీ ఏమైంది కేసీఆర్ అని ప్రశ్నించారు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్.

## సోనియా గాంధీ కాళ్లు కేసీఆర్ మొక్కారు

- మొదటి పేజి తరువాయి

ఆయన స్పష్టం చేశారు. "సోనియా గాంధీ ఇవ్వకుంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదు" అని కుండబద్దలు కొట్టారు. తెలంగాణ ఇచ్చింది సోనియా అని కేసీఆర్ కూడా స్వయంగా చెప్పారని గుర్తు చేశారు. తెలంగాణ పాలిట కేసీఆర్ ఒక విలన్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై కూడా మంత్రి కోమటిరెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్ తన పాలనా కాలంలో సుమారు రూ.10 లక్షల కోట్లు అక్రమంగా సంపాదించారని ఆరోపించారు. "కేసీఆర్ పాలనలో అవినీతికి పాల్పడిన కొందరు ఇప్పుడు జైలులో ఉన్నారు. మరికొందరు అమెరికాలో తలదాచుకున్నారు" అని మంత్రి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు.రాజకీయంగా బీఆర్ఎస్‌ను ఎదుర్కోవడానికి తాము సంసిద్ధంగా ఉన్నామని కోమటిరెడ్డి తెలిపారు. నల్గొండ జిల్లా నేతలు తలచుకుంటే ఇటీవల ఎల్కతుర్తిలో జరిగిన సభ కంటే పెద్ద బహిరంగ సభను నిర్వహించి తమ సత్తా ఏమిటో చూపించగలమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేరుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.

## ఏపీ నుంచి రాజ్యసభ రేసులో మంద కృష్ణ మాదిగ, అన్నామలై, స్మృతి ఇరానీ?

ఆంధ్రప్రదేశ్‌లో ఖాళీగా ఉన్న ఒక రాజ్యసభ స్థానానికి నామినేషన్ల దాఖలు గడువు సమీపిస్తోంది. అభ్యర్థి ఎవరనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. వైసీపీ నేత విజయసాయిరెడ్డి రాజీనామాతో ఏర్పడిన ఈ ఖాళీకి రేపు మధ్యాహ్నం 3 గంటలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగియనుంది. అధికార ఎన్డీయే కూటమి తరఫున అభ్యర్థిని ప్రకటించాల్సి ఉంది.

ఈ స్థానం బీజేపీ కోటా కింద భర్తీ అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. ఇటీవల విదేశీ పర్యటన ముగించుకుని తిరిగి వస్తూ ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా, ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పేరును ఈ రాజ్యసభ స్థానానికి చంద్రబాబు సిఫార్సు చేసినట్లు సమాచారం.ఈ స్థానం కోసం తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై, కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీల పేర్లు కూడా పరిశీలనలో ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. రేపు మధ్యాహ్నం 3 గంటలలోపు కూటమి తరఫున ఎవరు నామినేషన్ దాఖలు చేస్తారనే దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ రాజ్యసభ స్థానానికి రెండేళ్ల పదవీకాలం ఉంది. ఈ నేపథ్యంలోనే కేంద్ర ఎన్నికల సంఘం ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేసింది.

## పద్మభూషణ్ అవార్డును అందుకున్న బాలకృష్ణ

2025 సంవత్సరానికి గాను పద్మ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. నేడు సోమవారం (ఏప్రిల్ 28న) పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్?లో అట్టహాసంగా జరిగింది. భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా పలు రంగాల్లో విశేష కృషిని అందించిన కళాకారులకు ఈ ప్రతిష్టాత్మక అవార్డులని అందించింది కేంద్రం. ఈ సందర్భంగా తెలుగు సినీ పరిశ్రమ నుండి హీరో నందమూరి బాలకృష్ణకి కేంద్రం పద్మ భూషణ్ అవార్డుతో సత్కరించింది. దేశ మూడో అత్యున్నత పౌర పురస్కారం 'పద్మభూషణ్' పురస్కారాన్ని రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా అందుకున్నారు. కళారంగంలో, సామాజిక సేవలకు గాను బాలకృష్ణకు పద్మభూషణ్ పుసరస్కారం వరించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి పురస్కారానికి ఆయన ఎంపికయ్యారు. ఐదు దశాబ్దాలపైబడి తెలుగు చలనచిత్ర సీమలో వెండితెరపై విభిన్న పాత్రలు పోషించాడు బాలకృష్ణ. ఆయన సినీ కెరీర్‌లో, 110 చిత్రాలలో, ఆయన తన అసాధారణ నటనతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారు. అంతేకాకుండా హిందూపురం శాసన సభ్యుడిగా, బసవ తారకం క్యాన్సర్ ఆసుపత్రి ఛైర్మన్ గా ఎన్నో సేవలందిస్తున్నారు.2025 గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనవరి 25న పద్మ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. మొత్తంగా 139 మందికి ఈ అవార్డులు వరించాయి. అందులో 113 పద్మశ్రీ, 19 పద్మభూషణ్, ఏడు పద్మవిభూషణ్ పురస్కారాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి పద్మభూషణ్ అవార్డు బాలకృష్ణకు దక్కింది.

సినీ విభాగంలో మరికొంత మందికి:టాలీవుడ్ వెటరన్ హీరోయిన్ శోభన కి కూడా పద్మభూషణ్ అవార్డు లభించింది. నటి శోభన హీరోయిన్?గా మాత్రమే కాకుండా భరతనాట్యం డ్యాన్సర్?గా పలు ప్రదర్శనలు ఇచ్చింది. తమిళ్ హీరో అజిత్ కుమార్?కి పద్మభూషణ్ అవార్డు వరించింది. కర్ణాటక నుంచి కేజీయఫ్ మూవీ ఫేమ్ నటుడు, రైటర్ అనంత్ నాగ్?కి పద్మభూషణ్ అవార్డు లభించింది. ఇక బాలీవుడ్ నుంచి అరజిత్ సింగ్ (పద్మశ్రీ), శేఖర్ కపూర్ (పద్మభూషణ్) తదితరులకి అవార్డులు లభించింది.

## ఆ ఇద్దరికే సీఎం అయ్యే అర్హత ఉంది

- మొదటి పేజి తరువాయి

చేస్తున్న అభివృద్ధిని వివరిస్తామని చెప్పారు రాజగోపాల్ రెడ్డి. రానున్న మూడేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేరుస్తామన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తోన్న ఆదరణ చూసి కేసీఆర్ ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. మళ్లీ బీఆర్ఎస్‌ను నమ్మే పరిస్థితితుల్లో తెలంగాణ ప్రజలు లేరన్నారు. వందకు వంద శాతం మళ్లీ కాంగ్రెస్సే అధికారంలోకి వస్తుందన్నారు.

# మూడు రోజులకు ఒకసారి త్రాగునీరు నీరు వదలాలని కలెక్టర్కు అర్జీ



**పలమనేరు ఏప్రిల్ 26 సికేన్యూస్:**
పలమనేరు టౌన్ లో, మున్సిపల్ పరిధిలో, త్రాగునీరు ఆరు రోజులు లేదా ఏడు రోజులకు ఒకసారి వదులుతున్నారని, దయచేసి, మూడు రోజులకు ఒకసారి వదలాలని, ఈరోజు మున్సిపల్ ఆఫీసులోజరిగిన, కలెక్టర్ గ్రీవెన్స్ లో, కలెక్టర్ సుమిత్ కుమార్ గారికి, పలమనేరు నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ నేషనల్ సెక్రెటరీ పి మధు మోహన్ రావు అర్జీని ఇవ్వడం జరిగింది.

అర్జీ సారాంశం

పలమనేరు మున్సిపల్ పరిధిలో ఆరు రోజులు నుండి ఏడు రోజులకు ఒకసారి తాగునీరు వదులుతున్నారని, ఇన్ని రోజులు నీళ్లు స్టాక్ పెట్టుకొని తాగడానికి మా వద్ద అంత పెద్ద పాత్రలు గాని ట్యాంకులు లేవని ,ఇన్ని రోజులు నీళ్లు స్టాక్ పెట్టుకుని తాగితే, రోగాల బారిన పడతారని, దయచేసి మూడు రోజులకు ఒకసారి త్రాగునీరు వదిలే విధంగా కలెక్టర్ సంబంధిత అధికారులు ఆదేశించాలని ఈ అర్జీ సారాంశం.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**పలమనేరు ఏప్రిల్ 26 సి కె న్యూస్:** పట్టణంలో ఉన్నటువంటి జడ్పీ బాలికోన్నత పాఠశాల నందు
2005 – 2006 సంవత్సరంలో చదువుకున్న పదవ తరగతి పూర్వ విద్యార్థినిలు ఆదివారం గెట్ టుగెదర్ ఏర్పాటు చేసుకుని, తమకు చదువులు చెప్పినటువంటి ఉపాధ్యాయులను గౌరవంగా సత్కరించి పాదాభివందనం చేశారు. అనంతరం మేము ఈ స్థితిలో ఉన్నందుకు కారణమైనటువంటి ఉపాధ్యాయులను జీవితంలో మర్చిపోలేమంటూ....గతంలో జరిగినటువంటి విషయాలను గుర్తు చేసుకుంటూ...వారి సేవలను కొనియాడారు విద్యార్థులు. పూర్వ విద్యార్థులు నిరంజని, భాగ్యశ్రీ ,తేజశ్రీ, హిమబిందు, మాట్లాడుతూ...గత కొన్ని నెలలుగా, వాట్సాప్ సామాజిక మాధ్యమంలో, ఒకరినొకరు గ్యాదర్ చేసుకుంటూ.. ఈరోజు కోసం ఎప్పటినుంచో ఎదురు చూసామన్నారు, తమ స్నేహితులందరి సహాయ సహకారాలతో, ఒక్కొక్కరు ఒక్కొక్క కార్యక్రమాన్ని భుజానికి వేసుకొని, విజయవంతంగా నిర్వహించామన్నారు. తమకు చదువు చెప్పిన ఈ ఈ స్కూలుకు తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని, ఈదఫా సీసీ కెమెరాల ఏర్పాటుకు పూనుకోబోతున్నట్లు తెలిపారు.

ఉపాధ్యాయులు మాట్లాడుతూ...తాము చదువు చెప్పిన విద్యార్థినిలు నేడు ఇంత గొప్పగా మమ్మల్ని సత్కరించి, మా సేవలను ఒక్కొక్కటి గుర్తు గుర్తు చేస్తుంటే ,మా కళ్ళవెంట నీళ్లు వచ్చాయన్నారు. వారి అభివృద్ధి వారి సంస్కారం చూస్తుంటే ఆనందంగా ఉందన్నారు.
ఈ కార్యక్రమంలో 2005 – 2006 జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సింగిల్ విండో ఐకెపి కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి.

**బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్ సంఘం గ్రామం.**

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 28.**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలలో మరియు సంఘం గ్రామంలో అకాల వర్షం కారణం వలన ఐకెపి,సింగిల్ విండో కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని,బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజు డిమాండ్ చేశారు.

అయినా మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో కురిసిన అకాల వర్షం కారణంగా మండల పరిధిలోని అనేక గ్రామాలలో ఐకేపీ, సింగిల్ విండో కేంద్రాలలో నిలువ ఉన్న ధాన్యం తడిసి ముద్దయిందని దీనివల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వం వెంటనే ఎలాంటి షరతులు లేకుండా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని,అదేవిధంగా కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పిన్ కవర్లు అందుబాటులో ఉంచి భవిష్యత్తులోనైనా ధాన్యం తడవకుండా ధాన్యానికి రక్షణ ఏర్పాటు చేయాలని,ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని లారీల కొరత లేకుండా ముందస్తుగా అధికారులు చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లర్ల మధ్యన ప్రభుత్వ మధ్యన ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్య తీసుకోవాలని, కొన్ని కేంద్రాలలో లేబరు ఇబ్బంది అధికంగా ఉన్నదని అధికారుల పర్యవేక్షణలో సమస్యలు పరిష్కారం చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే బిల్లులు చెల్లించే విధంగా అధికారులు చర్య తీసుకోవాలని, ధాన్యం తడిసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మీడియాతో మాట్లాడినారు.

# సింగిల్ విండో ఐకెపి కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి.

- నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి.
- బిజెపి పార్టీ జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి వర్కట్ పెల్లి గ్రామం.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 28.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలలో మరియు వర్కట్పల్లి గ్రామంలో అకాల వర్షం కారణం వలన ఐకెపి,సింగిల్ విండో కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని,బిజెపి పార్టీ జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి డిమాండ్ చేశారు.

అయినా మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో కురిసిన అకాల వర్షం కారణంగా మండల పరిధిలోని అనేక గ్రామాలలో ఐకేపీ, సింగిల్ విండో కేంద్రాలలో నిలువ ఉన్న ధాన్యం తడిసి ముద్దయిందని దీనివల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వం వెంటనే ఎలాంటి షరతులు లేకుండా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని,అదేవిధంగా కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పిన్ కవర్లు అందుబాటులో ఉంచి భవిష్యత్తులోనైనా ధాన్యం తడవకుండా ధాన్యానికి రక్షణ ఏర్పాటు చేయాలని,ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని లారీల కొరత లేకుండా ముందస్తుగా అధికారులు చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లర్ల మధ్యన ప్రభుత్వ మధ్యన ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్య తీసుకోవాలని, కొన్ని కేంద్రాలలో లేబరు ఇబ్బంది అధికంగా ఉన్నదని అధికారుల పర్యవేక్షణలో సమస్యలు పరిష్కారం చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే బిల్లులు చెల్లించే విధంగా అధికారులు చర్య తీసుకోవాలని, ధాన్యం తడిసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మీడియాతో మాట్లాడినారు.



# ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్ళీ గెలవ గలరా పల్లా?

- టీడీపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా పై రగులుతున్న తెలుగు శక్తి
- ఆట నువ్వు మొదలుపెట్టావ్ వేట ఎలాగుంటది నేను చూపిస్తా
- పల్లా పై తెలుగు శక్తి దండయాత్ర

**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఏప్రిల్ 28 :** గతంలో పల్లా శ్రీనివాసరావు నిర్మిస్తున్న భవంతిని కూల్చి వేయించిన అప్పటి కోడిగుడ్ల శాఖ మంత్రి గుడివాడ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కొనసాగుతున్న వైసీపీ అక్రమాలు గాజువాక ప్రాంతంలోనే గుడివాడ అక్రమ నిర్మాణం అయినప్పటికీ పల్లా శ్రీనివాసరావు ఆ నిర్మాణాన్ని ఎందుకు కూల్చి వేయించడం లేదు నేను కోవర్టునో లేక పల్లా శ్రీనివాస్ వైసీపీ కోవర్టునో ప్రజలకు తెలుసు మీడియా సమావేశంలో తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ధ్వజం
తనపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ రగిలిపోతున్నారు. ముఖ్యంగా తను వైసిపి కోవర్టునని.. పల్లా శ్రీనివాస రావు అనుచరుడు చేసిన ఆరోపణ పట్ల తీవ్రంగా స్పందిస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కూడా బి.వి.రామ్ కలుసుకున్న సంగతి తెలిసిందే. ఇదే క్రమంలో సోమవారం ఉదయం ఆయన వీ.జే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే పదవికి పల్లా రాజీనామా చేసి మళ్ళీ పోటీ చేయాలని.. తాను కూడా నామినేషన్ వేసి అమెరికా వెళ్లి పోతానని తెలిపారు. ఆ పరిస్థితిలో అయినా గెలవ గలరా అని రామ్ సవాల్ చేశారు.
పల్లా శ్రీనివాస్ అధ్యక్షుడిగా ఉన్నప్పటికీ గాజువాక ప్రాంత వైసీపీ కార్పొరేటర్లు టీడీపీ కాకుండా జనసేనలోకి వెళ్లడం సిగ్గుచేటన్నారు. గత వైసిపి అరాచక పాలన అత్యంత దుర్మార్గంగా కొనసాగిందన్నారు. ఎంత దారుణం అంటే ఇళ్ల కూల్చివేతలకు కనీసం సమయం కూడా ఇవ్వలేదన్నారు. ఇదే క్రమంలో అప్పట్లో.. మాజీ మేయర్, సీనియర్ నాయకుడు సబ్బం హరి నివాసాన్ని, ప్రపంచ ప్రఖ్యాతి చెందిన గీతం విశ్వవిద్యాలయంలో కొంత భాగాన్ని, గాజువాకలో పల్లా శ్రీనివాస రావుకు చెందిన భవంతిని కూడా అధికారులు నేలమట్టం చేశారన్నారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పల్లా శ్రీనివాస రావు ఉదాశీనంగా వ్యవహరిస్తున్నారన్నారు. ముఖ్యంగా అప్పటి కోడిగుడ్ల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ కనుసన్నల్లో.. పల్లా శ్రీనివాస రావు తమ నిర్మాణాన్ని కోల్పోయినప్పటికీ.. గుడివాడ



అక్రమాలను పల్లా శ్రీనివాస రావు ప్రోత్సహిస్తున్నారన్నారు. ఇదే క్రమంలో గుడివాడ అమర్నాథ్ పారిశ్రామిక ప్రాంతంలో నిర్మిస్తున్న అక్రమ భవన నిర్మాణాన్ని తక్షణమే కూల్చకుండా.. పల్లా శ్రీనివాస రావు ఎందుకు మౌనం వహిస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. ఈ చర్యలను బట్టి తాను వైసిపి కోవర్టునో లేక తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు వైసిపి కోవర్టు గా వ్యవహరిస్తున్నారో ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఇలాంటి స్వార్థపూరితమైన, అసమర్థ వ్యక్తిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగడానికి ఎంత మాత్రం అర్హత లేదన్నారు. కనీసం మీడియా ముందు గట్టిగా వాయిస్ వినిపించడం చేతగాని పల్లా శ్రీనివాసరావు ను తక్షణమే పార్టీ అధ్యక్ష స్థానం నుంచి తొలగించాలని ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. త్వరలోనే కోవర్టుల ఏరివేత తెలుగుదేశం పార్టీలోనే ఉంటూ వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న పల్లా శ్రీనివాస రావు లాంటి కోవర్టులను ఏరివేసేందుకు తెలుగు శక్తి రంగం సిద్ధం చేసిందన్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో తెలుగు శక్తి కోఆర్డినేటర్లను నియమిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులతో పాటు.. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న వారిని, వైసీపీకి కొమ్ముకాసే వారిని కోఆర్డినేటర్లు గుర్తిస్తారన్నారు. వారు సమర్పించే నివేదికల ఆధారంగా తెలుగు శక్తి ముందుకు వెళుతుందని బి.వి.రామ్ స్పష్టం చేశారు. కార్పొరేటర్ భర్త బెదిరిస్తున్నారు ఇది ఇలా ఉండగా మీడియా సమావేశంలో చిన్ని వరలక్ష్మి అనే మహిళ మాట్లాడుతూ.. మధురవాడ లో తాము 40 ఏళ్ళ నుంచి వ్యాపారం చేస్తున్నామన్నారు. అయితే రమణాజీ అనే వ్యక్తి కంటైనర్ తీసేయమని బెదిరిస్తున్నారని అన్నారు. అతనికి కార్పొరేటర్ పిల్లా మంగమ్మ భర్త వెంకటరావు వత్తాసు పలుకుతూ.. సెటిల్మెంట్ చేసుకోవాలని ఒత్తిడి తీస్తున్నారని పేర్కొన్నారు.

# రౌడీషీటర్లకు ఎస్ఐ కౌన్సిలింగ్



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఏప్రిల్ 27 :** రౌడీషీటర్లకు నాలుగవ పట్టణ పోలీసు స్టేషన్లో కౌన్సిలింగ్ను ఆదివారం నిర్వహించారు. సిఐ సత్యన్నారాయణ, ఎస్ఐ వెంకటరావులు పాల్గొని బుద్ధిగావుండాలని ఎటువంటి పిర్యాదులు వచ్చినా కఠినంగా చర్యలు వుంటాయని స్పష్టంచేశారు.

# పిల్లల బంగారు భవిష్యత్తే సాయి ఎక్సలెంట్ స్కూల్ లక్ష్యం..!!

**– ఏకలవ్య సీటు సాధించిన సాయి ఎక్సలెంట్ స్కూల్ విద్యార్థి..**
**– విద్యార్థిని అభినందించిన సీఐ ఇంద్ర సేనారెడ్డి..**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 28,** జూలూరుపాడు పిల్లల బంగారు భవిష్యత్తే తల్లిదండ్రుల లక్ష్యం. ఇందుకోసం నిరంతరం శ్రమిస్తుంటారు. రోజురోజుకూ ఆంగ్ల మాధ్యమానికి ఆదరణ పెరుగుతుండటంతో ఆ దిశగా చదివించాలని ఆశపడుతుంటారు. ఇందుకు చక్కటి వేదికగా నిలుస్తోంది జూలూరుపాడులోని సాయి ఎక్సలెంట్ స్కూల్ ఇక్కడ నిరుపేదల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందుతోంది. అన్ని సదుపాయాలు కలిస్తూ ఆంగ్ల మాధ్యమంలో బోధన చేస్తున్నారు. విద్య తోపాటు అన్నీ సదుపాయాలు ఉన్నాయి.
జూలూరుపాడు మండలం కేంద్రంలోని పాపకొల్లు రోడ్డు నందు కలిగిన సాయి ఎక్సలెంట్ స్కూల్ లో బోడ. ప్రజ్ఞ తేజ అనే విద్యార్థి ఏకలవ్య సీటు సాధించడం జరిగినది. ఈ సందర్భంగా సిఐ ఇంద్ర సేనా రెడ్డి బి. ప్రజ్ఞ తేజని మరియు తల్లిదండ్రులైన బి.కృష్ణని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయి ఎక్సలెంట్ స్కూల్ లో నవోదయ , గురుకులం, మరియు ఏకలవ్య లో సీట్లు అత్యధిక స్థాయిలో సీట్లు సాధించినందుకు స్కూల్ మేనేజ్మెంట్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా డైరెక్టర్.హుస్సేన్ మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధిస్తూ,జిల్లా స్థాయిలో పేరు గడించినందుకు విద్యార్థి ,విద్యారినిలుకు,మరియు తల్లిదండ్రులకు, ముఖ్యంగా ఉపాధ్యాయ, ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ మరియు నాగరాజు అభినందనలు తెలియజేశారు.



# ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి 200 కూల్ జాకెట్లను గురుగ్రామ్ పంపిణీ



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఏప్రిల్ 28 :** విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి వేసవి ఎండల నుండి ఉపశయం పొందుట కొరకు అక్టోబర్ లో ఢిల్లీలో జరిగిన "ట్రాఫిక్ ఎక్స్ పో" లో ట్రాఫిక్ విభాగ నుండి ఒక ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్లు వెళ్లి కొత్త సాంకేతిక ను పరిశీలించడం జరిగింది. హర్యానాలోని గురుగ్రామ్ కు చెందిన 98ళీ%ఖీ% అనే కంపెని వారు "కూల్ జాకెట్లను" అక్కడ ఎక్స్పో లో ప్రదర్శించారు మండుటెండల్లో పనిచేసే ట్రాఫిక్ సిబ్బందికి చల్లదనం అందించే విధముగా ఉండే "రేడియ? కూల్ జాకెట్లు" ను నగరంలో కొందరు దాతలు సహాయం తో సుమారు రూ.5,00,000/– లు విలువ గల 200 కూల్ జాకెట్లను గురుగ్రామ్ నుండి రప్పించి ఈ రోజు ట్రాఫిక్ సిబ్బందికి పంపిణి చేయడం జరిగింది. ఈ కూల్ జాకెట్లు ప్రత్యకత ఏమంటే వీటిని సాధారణ ఉష్ణోగ్రత కలిగిన నీటిలో ముంచి చూస్తే వాటి యొక్క ఉష్ణోగ్రత 8 డిగ్రీలకు పడిపోతుంది తర్వతా సిబ్బందికి హాయిగా ఉంది ట్రాఫిక్ విధులు సమర్ధవంతముగా నిర్వర్తించడానికి వీలౌతుంది. అలాగే వేటిని శీతాకాలంలో సాధారణంగా వాడుకోవచ్చు. అలాగే రేడియం స్టిక్కరింగ్ ఉండడంతో వీటిని రాత్రిపూట కూడా ధరించి విధులు నిర్వహించవచ్చు.

# మేయర్ గా ఎన్నికైన సందర్భంగా పీలా శ్రీనివాస్ రావు కి అభినందనలు తెలిపిన వియ్యపు చిన్నా



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఏప్రిల్ 28 :** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ నూతనముగా మేయర్ గా ఎన్నికైన సందర్భంగా పీలా శ్రీనివాస్ రావు కి అభినందనలు తెలిపిన జగన్నాధ రావు ఎక్స్ జడ్పీటీసీ ,ఎంపీపీ , మాధం శెట్టి నీల బాబు ఎక్స్ ఎంపీపీ , జడ్పీటీసీ మరియు వియ్యపు చిన్నా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కలిసి పుష్ప గుచ్చం సాలువా తో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సాలాపు మోహన్,కూండ్రపు శ్రీ రామ్ మూర్తి ఎంపీటీసీ , వద్రి వసంత రావు వైస్ సర్పంచ్ పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ రాష్ట్ర కోఆర్డినేటర్ గా చీకటి రమేష్




**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఏప్రిల్ 28 :** ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ రాష్ట్ర కోఆర్డినేటర్ గా విశాఖపట్నం చెందిన చీకటి రమేష్ ని విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో నియమించారు. ఈ సందర్భంగా చీకటి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించడంలో మరియు ప్రైవేట్ పాఠశాలల సమస్యలను పరిష్కరించడంలోను తన వంతు చేస్తానని. తనపై నమ్మకంతో తనకు అప్పగించిన ఈ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్ నీవు తెలంగాణ జాతి పితవా..?

# నీవు ఒక్క పచ్చి తాగుబోతువు...

- గులాబీల 25వ రజతోత్సవ సభ అట్టర్ ప్లాప్
- అది ప్రజా సమస్యల సభకాదు తాగుబోతుల జల్సాల కోసం పెట్టిన సభ
- కెసిఆర్ కుటుంబ ప్రతిష్ట పెంచుకునేందుకే బిఆర్ఎస్ రజతోత్సవం
- సభలో ఏ నాయకుడి గొంతు వినిపించకుండా కేసీఆర్ ఏకచిత్రాధిపత్యం
- షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్"
- కెసిఆర్ 100 హామీల మోసాలపై చిట్టా విడుదల చేసిన ఎమ్మెల్యే

**సి కే న్యూస్ షాద్ నగర్:ఏప్రిల్ 28:** సోమవారం షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో
ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. కెసిఆర్ వరంగల్ సభా తీరుపై నిప్పులు చెరిగారు.కొడుకు కేటీఆర్ డ్రగ్స్ రాజా అని కూతురు కవిత లిక్కర్ రాణి, అల్లుడు అగ్గిపెట్ట రాజా వీరందరి రాజకీయ ప్రాబల్యం పెంచేందుకు కెసిఆర్ 14 నెలల తర్వాత భారీ బహిరంగ సభను రజతోత్సవాల పేరిట ఏర్పాటు చేశాడని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన సన్యాసి కెసిఆర్ అంటూ తీవ్రంగా విరుచుకుపడ్డారు. మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఉన్న ప్రాంతాన్ని అప్పుల కుప్పగా మార్చి కుటుంబ ఆర్థిక ప్రయోజనాలకి పెద్దపీట వేసిన కేసిఆర్ కాంగ్రెస్ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. సభలో హరిశ్చంద్రుడిలా మాట్లాడిన కెసిఆర్ పదేళ్ల పాలనలో దళిత ముఖ్యమంత్రి హామీ నుండి ఉద్యమకారులపై కేసుల ఎత్తివేత వరకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేరలేదని మొత్తం 100 హామీలకు సంబంధించిన చిట్టాను మీడియాకు విడుదల చేశారు. 100 హామీలతో మోసాలు చేసిన కేసీఆర్ ఏ మొహం పెట్టుకొని 25 సంవత్సరాల రజతోత్సవ సభ ఏర్పాటు చేశారని సిగ్గు లజ్జ ఉండాలి అంటూ ఘాటుగా విమర్శించారు. టిఆర్ఎస్ రజతోత్సవ సభ గులాబి పార్టీ గులాముల సభగా ఆయన అభివర్ణించారు. ఏడాది తర్వాత కేవలం జల్సా చేసుకునేందుకు ఏర్పాటుచేసిన సభగా ఆయన విమర్శించారు. రజతోత్సవ సభ ద్వారా ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని, కెసిఆర్ సొంత డబ్బా కొట్టుకున్నారని పేర్కొన్నారు. గులాబీ గులాములు బస్సులో నేరుగా పెగ్గులు తాగుతూ మజా చేస్తూ సభకు వెళ్లిన తీరు సోషల్ మీడియాలో బట్టబయలు అవుతున్నాయని ఎద్దేవా చేశారు.

కూతురు లిక్కర్ రాణి, కెసిఆర్ మందుబాబు కాబట్టి ఈ విధంగా గులాబి గులాములకు మందు ఏర్పాటు చేశారంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేసీఆర్ ప్రజా సమస్యలపై భవిష్యత్తు ప్రణాళికలపై ఎలాంటి సూచనలు సలహాలు లేని సభగా ఆయన కొట్టిపారేశారు.గత పది ఏళ్లలో కెసిఆర్ ఎన్నో హామీ ఇచ్చి తప్పారని%శ్రీ% గుర్తు చేశారు. తమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు చూసి కెసిఆర్ కు కడుపునొప్పి వచ్చిందని విమర్శించారు. కెసిఆర్ దళితున్ని ముఖ్యమంత్రి చేయలేదు కదా కనీసం ప్రతిపక్ష నేతగా కూడా ఎవరిని చేయలేదని విమర్శించారు. మూడెకరాల భూమి ఎస్సీ ఎస్టీలకు ఇస్తానని ఇవ్వలేదని, రుణమాఫీ చేస్తానని చేయలేదని కానీ రేవంత్ రెడ్డి రుణమాఫీ చేశారని తెలిపారు. నిరుద్యోగ భృతి ఇస్తానని ఇవ్వలేదని ఇంటికో ఉద్యోగం కాదు కదా ఊరికో ఉద్యోగం కూడా ఇవ్వలేదని అన్నారు. పదో తరగతి పేపర్ లీక్, దక్షిణ తెలంగాణపై వివక్ష చూపి పాలమూరు ఎత్తిపోతలను కనీస 30% కూడా పూర్తి చేయలేదని లక్ష ఎకరాలకు నిరుస్తానని చెప్పి ఒక ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదని ఆరోపించారు. లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు నిర్మాణం చేపడతానని పదేళ్లు టైం పాస్ చేశారని అన్నారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యే చేయని పనులు తను ఎమ్మెల్యే అయ్యాక ఒక్కో పని చేసుకుంటూ వస్తున్నానని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యేలు వారి సొంత ఆస్తులు పెంచుకోవడానికి కుటుంబ సభ్యుల వ్యాపారం పెంచుకునేందుకే దందాలు చేశారు తప్ప ప్రజా ప్రయోజనాల కోసం ఏం చేయలేదని అన్నారు.

కాలేశ్వరం కాస్త కూలిపోయే దశకు చేరుకుందని కోట్లాది రూపాయలు మింగిన పాపానికి చిప్పకూడు తినే రోజులు దగ్గరపడ్డాయని కేసీఆర్ ను హెచ్చరించారు. ఆలీబాబా 40 దొంగలు టీం పట్టుకుని కెసిఆర్ రాష్ట్రంలో అభివృద్ధి అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ధరణితో రైతులను పచ్చి మోసం చేసిన తీరుపై రేవంత్ రెడ్డి చెప్పిన విధంగానే ధరణిని బంగాళాఖాతంలో కలిపి భూభారతి తీసుకువచ్చారని గుర్తు చేశారు. కాంట్రాక్టర్ల వద్ద కోట్లది రూపాయల కమిషన్ ముందుగానే తీసుకొని వారికి బిల్లులు చెల్లించని దౌర్భాగ్యులని విమర్శించారు. కాంట్రాక్టర్లకు గ్రామాల్లో సర్పంచులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయించిన కేసీఆర్ వారి నెత్తిన శఠగోపం పెట్టారని ఆరోపించారు.కెసిఆర్ ను తెలంగాణ జాతిపితగా అభివర్ణిస్తున్న ఆయన గులాబీ గులాములు వాస్తవాలు తెలుసుకోవాలని అన్నారు. పచ్చి తాగుబోతుగా 24 గంటలు ఫామ్ హౌస్ లోనే గడిపే కేసీఆర్ తెలంగాణ సమాజానికి ఎలా జాతిపిత అవుతారని ప్రశ్నించారు. కొడుకు డ్రక్స్ రాజు కూతురు లిక్కర్ రాణి అల్లుడు అగ్గి పెట్ట రాజు ఇలా ఫ్యామిలీ మొత్తం అనేక అవినీతి అక్రమాల్లో కూరుకుపోయారని తెలంగాణ సమాజాన్ని నాశనం చేసి దోచుకున్న వారు జాతిపిత ఎలా అవుతారని ప్రశ్నించారు. తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్ అంటే అనవచ్చు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన శ్రీకాంతచారి, ప్రొఫెసర్ జయశంకర్ ఇంకా తెలంగాణ కోసం పోరాడిన మేధావులు ఉద్యోగులు కర్షకులు కార్మికులు సకలజనులు ఉన్నారని వారిని మించిన జాతిపిత ఎవరున్నారని ప్రశ్నించారు. కెసిఆర్ నుండి మొదలుకొని వారి కుటుంబ సభ్యుల ఆస్తులు మాజీ మంత్రుల ఆస్తులు ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యేల ఆస్తులు వారు ముందు సమర్పించిన ఫోటో ఆ తర్వాత గత పది ఏళ్ల కాలంలో సంపాదించిన ఆస్తుల అఫీడవిట్లు చూస్తే ప్రజాధనం ఎంత కొల్లగొట్టారో అర్థమవుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఏడాదిన్నర పాటు ఫామ్ హౌస్ కు పరిమితమైన కేసీఆర్ ను గులాబీ గులాములు తెలంగాణ జాతిపితంగా అభిమానించడం సిగ్గుచేటని విమర్శించారు. ఉద్యమ పార్టీగా చెప్పుకుంటూ అధికారుల్లోకి రాగానే ఉద్యమాలు చేయకుండా ధర్నా చౌక్ ను ఎత్తివేసిన దుర్మార్గుడు కేసీఆర్ అని విమర్శించారు. గత ప్రభుత్వంలో ఉద్యమాలు చేయకుండా ఇంటి గడప దాటకుండానే అరెస్టులు చేశారని గుర్తు చేశారు. గతంలో కాంగ్రెస్ సభలు నిర్వహిస్తే అడ్డుకున్న చరిత్ర కేసీఆర్ దని అన్నారు.

కెసిఆర్ మునుపటిలా లేడని కుటుంబ ప్రతిష్ట పెంచేందుకు ఎవరో రాసిచ్చిన స్క్రిప్టును వెంట తెచ్చుకొని చదివాడని కేసీఆర్ మొత్తం మతిమరిచిందనీ శంకర్ ఎద్దేవా చేశారు. కెసిఆర్ ప్రసంగం సమయంలో టీవీలో కనిపించిందని ప్రసంగించేందుకు తడబాటు పడ్డారని ప్రసంగం నచ్చక సొంత పార్టీ కార్యకర్తలే అల్లరి చేస్తుంటే కేసీఆర్ సహనం కోల్పోయాడని శంకర్ అన్నారు.

25వ రజతోత్సవ సభ పేరిట కెసిఆర్ సాధించింది ఏమీలేదని కోట్లు ఖర్చుపెట్టి రేవంత్ రెడ్డిని తిట్టేందుకు సభ ఏర్పాటు చేసుకున్నారని రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు చేసింది ఏమీ లేదని గులాబీ గులాబీల జల్సాల కోసం సభ ఏర్పాటు చేశారని ఆసభ కాస్త అట్టర్ ప్లాప్ గా మారిందని ఎమ్మెల్యే అభివర్ణించారు.

కండ్లు ఉండి చూడలేని కబోదిల్లారా... కాంగ్రెస్ పాలన సంక్షేమం ఇదీ సంక్షోభంలో ఉన్న బీఆర్ఎస్ నాయకుల్లారా... మీ కార్యకర్తలను అడగండి.

మా సంక్షేమ ఫలాలు అందుతున్నాయో లేదో.అనీ అన్నారు



### 100 సంక్షేమ ఫలాలు

1. 2 లక్షల వరకు రైతు రుణమాఫీ.
2. ఉచిత విద్యుత్ 200 యూనిట్లు.
3. మహిళకు ఉచిత బస్సు ప్రయాణం.
4. గ్యాస్ సబ్సిడీ.
5. రైతు భరోసా.
6. %దీజ% కమీషన్ ఏర్పాటు.
7. కులగణన పూర్తి.
8. రైతు కమీషన్ ఏర్పాటు.
9. విద్యా కమీషన్ ఏర్పాటు.
10. ఆర్యవైశ్య కార్పొరేషన్.
11. రైతు కూలీలకు రైతు భరోసా.
12. సన్న వడ్లకు 500 బోనస్.
13. సంవత్సరంలో 55 వేల ఉద్యోగాలు.
14. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత డీఎస్సీ వేయడమే కాకుండా ఉద్యోగాలు కూడా ఇచ్చాము.
15. గ్రూప్ 1 పరీక్ష నిర్వహణతో పాటు ఫలితాల వెల్లడి.
16. %ాజ% వర్గీకరణ పూర్తి చేశాము.
17. 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద బ్యాంకులలో 21 వేల కోట్ల రూపాయలు బ్యాంకులలో వేశాము.
18. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక కేవలం రైతుల కోసమే 55 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశాము.
19. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ.
20. జయ జయహే తెలంగాణ అధికారిక గేయం.
21. తెలంగాణ కవులు కళాకారులకు గుర్తింపు కోటి రూపాయల నగదు పురస్కారం.
22. గద్దర్ పేరిట నంది అవార్డులు ప్రకటన.
23. సంక్షేమ హాస్టల్స్ కి డైట్ చార్జీలు, కాస్మోటిక్స్ చార్జీలు పెంచినం.
24. సంక్షేమ హాస్టల్ లలో పిల్లల కోసం మటన్ నెలకు రెండు సార్లు చికెన్ నాలుగు సార్లు పెట్టాలని నిర్ణయం తీసుకున్నాము.
25. దావోస్ పర్యటనలో గత సంవత్సరం ఇప్పుడు కలిసి సుమారు 2 లక్షల 20 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చాం.
26. ప్రతి నియోజకవర్గంలో అభివృద్ధి కోసం సుమారు 15 నుండి 20 కోట్ల రూపాయల నిధులు విడుదల చేశాం.
27. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల 1వ తారీఖు 5 వ తారీకు లోపల జీతాలు వేస్తున్నాము.
28. ఆరోగ్య శ్రీ సేవల కోసం వెయ్యి కోట్లు బిల్లులు చెల్లించాం.
29. తెలంగాణ రాష్ట్రంలో 55 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ 200 యూనిట్లు జీరో బిల్లు ఇస్తున్నాం.
30. గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇస్తున్నాం.
31. %=శీఖీ=% పట్టా భూములకు కూడా రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము.
32. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలని వారికి ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయల సహాయం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము.
33. అర్హులైన అందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము.
34. ఉద్యోగ నియామకాల కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేశాము.
35. తెలంగాణ రాష్ట్రంలో సన్న వడ్లు పదేళ్ళ కంటే ఎక్కువగా పండించాము.
36. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే ప్రణాళిక.
37. ప్రభుత్వ హాస్పిటల్స్ లో, ప్రభుత్వ కార్యాలయాలలో మహిళా క్యాంటీన్ లు.
38. ఇందిరమ్మ ఇళ్ళకు ఇసుక ఉచితం.
39. మహిళలకు సోలార్ విద్యుత్ ప్లాంట్లు.
40. మహిళా సంఘాలకు పెట్రోల్ బంకుల నిర్వహణ.
41. మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సుల నిర్వహణ.
42. మహిళా సంఘాలకు మొబైల్ చేపల విక్రయ వాహనాలు.
43. మహిళా సంఘాలకు ఇటుక బట్టీల తయారీ పరిశ్రమలు.
44. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం రుణాలు 6 వేల కోట్లు కేటాయింపు.
45. %జవీ=ఖీ% ద్వారా 2 లక్షల 49 వేల 830 మందికి సుమారు 1065. 85 కోట్ల రూపాయల సహాయం అందజేత.
46. పదేళ్ళ తరువాత అంగన్వాడీ లలో సుమారు 12 వేల ఉద్యోగాలు ఇవ్వబోతున్నాం.
47. ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ హాస్పిటల్స్.
48. ప్రైవేట్ కు ధీటుగా సర్కారు బడులు.
49. తొలి మహిళా కమాండో బృందం టీం శివంగి.
50. దేశంలోనే తెలంగాణ పోలీస్ పనితీరుకు నెం. 1 స్థానం.
51. ప్రపంచ సుందరి పోటీలు తెలంగాణలో నిర్వహణ.
52. రేషన్ షాపుల ద్వారా 1 కోటి 50 లక్షలకు పైగా తెలంగాణ ప్రజలకు 6 కేజీల చొప్పున సన్నబియ్యం పంపిణీ.
53. సింగరేణి చరిత్రలో సువర్ణ అధ్యాయం ఓడిశాలోని నైనీ గనిలో సింగరేణి బొగ్గు ఉత్పత్తి ప్రారంభం.
54. భూ భారతి ద్వారా అర్హులైన ప్రతి రైతుకు భూమి హక్కు పత్రాలు.
55. స్కిల్ ఇండియా యూనివర్సిటీ.
56. గ్లోబల్ బిజినెస్ హబ్ గా హైదరాబాద్.
57. తెలంగాణ నుండి పిలిప్పీన్స్ కు ఏటా 60 లక్షల టన్నుల బియ్యం ఎగుమతి చేస్తున్నాం.
58. మధురై మీనాక్షి ఆలయం నమునాలో భద్రకాళీ దేవాలయం అభివృద్ధి.
59. భద్రాచలం ఆలయ అభివృద్ధి కోసం సుమారు 32 కోట్ల కేటాయింపు.
60. తెలంగాణలో ఆహార ఉత్పత్తుల రంగంలో 16 వేల కోట్ల పెట్టుబడులు.
61. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలుగా మూడు టిమ్స్. అల్వాల్ లో సెంటర్ ఆఫ్ ఎక్షలెన్స్ ఫర్ న్యూరో సైన్సెస్, సనత్ నగర్ లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ కార్డియాక్ సైన్సెస్, కొత్తపేటలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ గ్యాస్ట్రో సైన్సెస్.
62. అమ్మ హస్తం పేరుతో రేషన్ షాపుల ద్వారా 9 రకాల వస్తువులు ఇవ్వబోతున్నాం.
63. వందేండ్ల అవసరాలు తీర్చేలా డ్రైపోర్ట్ రీజినల్ రింగ్ రోడ్ సమీపంలో నిర్మాణం చేయబోతున్నాం.
64. 30 వేల ఎకరాలలో ఫ్యూచర్ సిటీ, ఎయిర్ పోర్ట్ టు ఫ్యూచర్ సిటీకి మెట్రో విస్తరణ కు ప్రణాళికలు.
65. వరంగల్ మామునూర్ ఎయిర్ పోర్ట్ కు అనుమతులు తెచ్చినాము.
66. ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ కు అనుమతులు తెచ్చినాము.
67. తెలంగాణ రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ల కోసం ఇక క్యూ లైన్ లేకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియ అమలు చేయబోతున్నాం.
68. సిరిసిల్ల నుండి మోడ్రన్ డ్రెసెస్ పెద్దూరు శివారులోని అపెరల్ పార్క్ లో టెక్స్ పోర్ట్ యూనిట్ సిద్ధం 2 వేల మంది మహిళలకు ఉపాధి.
69. తెలంగాణ ఫైబర్ నెట్ తో ఇంటింటికి ఇంటర్నెట్ సేవలు 424 మండలాలలో 8891 గ్రామ పంచాయతీలను అనుసంధానం చేయడంతో పాటు మరో 7187 పంచాయితీలకు సేవలు అందించేందుకు సిద్ధం.
70. మహిళలకు భద్రతగా నిలుస్తున్న %ు ఝుటవ% యాప్.
71. నీటి పారుదల శాఖలో 423 మందికి నియామకాలు. 199 మంది జూనియర్ టెక్నికల్ అధికారులు, 224 మంది ఏఈలు.
72. ఎస్సీ వర్గీకరణ అమలు చేసే తొలి రాష్ట్రంగా తెలంగాణ.
73. జగిత్యాల అగ్రికల్చర్ డిగ్రీ కళాశాలకు జయశంకర్ వర్సిటీ గుర్తింపు 75 ఎకరాల స్థలంలో ఏర్పాటుకు ప్రతిపాదనలు.
74. పోలీస్ కుటుంబాల కోసం యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ లో వసతితో కూడిన నాణ్యమైన విద్య.
75. యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ కోసం 55 నియోజకవర్గాలకు 200 కోట్ల చొప్పున 11 వేల కోట్లు విడుదల.
76. యాసంగి సీజన్ సన్న వడ్లు సేకరణ కోసం 1500 కోట్లు కేటాయింపు.
77. త్వరలో ఆర్టీసీ లో 3 వేలకు పైగా కొలువులు.
78. గ్రామాలలో సుమారు 11 వేల రెవిన్యూ పాలన అధికారుల నియామకాలు చేయబోతున్నాం.
79. గురుకులాలో 6 వ తరగతి నుండి ఇంటర్ వరకు కోడింగ్ కోర్సులు. 2025-26 విద్యా సంవత్సరంలో 238 గురుకులాలో శిక్షణ ఇవ్వబోతున్నాం.
80. సర్కారు యూనివర్సిటీలలో టీచింగ్ పోస్టులు భర్తీ చేయబోతున్నాం.
81. ప్రభుత్వ హాస్పిటల్స్ లో క్రిటికల్ కేర్ యూనిట్లు ప్రారంభించబోతున్నాం.
82. కాళేశ్వరంలో మే15 నుండి సరస్వతీ పుష్కరాల నిర్వహణ కోసం 35 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుంది.
83. మహిళా సంఘాలకు 21 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగింది. ఇక మీద ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల చొప్పున వడ్డీ లేని రుణాలు ఇస్తాం.
84. గిగ్ వర్కర్ల భద్రత కోసం మే 1 కల్లా గిగ్ వర్కర్ల చట్టం ఈ చట్టం ద్వారా సుమారు 4 లక్షల మందికి లబ్ధి చేకూరుతుంది.
85. ఏడాదిలో రెండు సార్లు టెట్ పరీక్ష నిర్వహిస్తామని వెల్లడి.
86. ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలను స్వయంగా పరిశీలించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు.
87. తెలంగాణ రైతుల కోసం రైతు మహోత్సవం నిర్వహణ.
88. పామాయిల్ పంటకు రూ. 8500 ధర పెంచిన ఘనత కాంగ్రెస్ సర్కార్ ది ఒక్క ఏడాది లోనే రూ. 35,667 కోట్లు జమ చేశాం.
89. మహిళా సంఘాలకు స్కూల్ లు, హాస్టల్ లలో ఫుడ్ భాధ్యతలు.
90. బిసిల రిజర్వేషన్లు 42% పెంపు కోసం ఢిల్లీ జంతర్ మంతర్ లో బిసి పోరు గర్జన నిర్వహించినాము.
91. తెలంగాణలో బెట్టింగ్ యాప్స్ నిషేదం.
92. హైదరాబాద్ లో వాన్ గార్డ్ గ్లోబల్ కేపబిలిటి సెంటర్ దేశంలోనే తొలి గ్లోబల్ సెంటర్ హైదరాబాద్ లో ఏర్పాటు.
93. వడదెబ్బ కారణంగా ఎవరైనా చనిపోతే వారి కుటుంబానికి 4 లక్షలు సహాయం చేయనున్న ప్రభుత్వం.
94. గల్ఫ్ మృతులు 66 కుటుంబాలకు 3 కోట్ల 30 లక్షలు విడుదల చేసి 5 లక్షల చొప్పున జమ చేసిన ప్రభుత్వం.
95. కడెం ప్రాజెక్ట్ పూడిక తొలగింపునకు టెండర్ ఖరారు చేసిన ప్రభుత్వం.
96. గోర్ బోలి బంజారా బాష రాజ్యాంగం 8వ షెడ్యూల్ లో చేర్చాలని అసెంబ్లీ లో తీర్మానం.
97. రాష్ట్రంలో తాటి, ఈత కల్లుతో వైన్ అనుబంధ ఉత్పత్తుల పరిశ్రమ ఏర్పాటుకు జర్మనీ పారిశ్రామికవేత్త అంగీకారం.
98. అవయవాల అక్రమ రవాణా అక్రమ మార్పిడీ చేసే వారి మీద కఠిన చర్యలు తీసుకోనున్న ప్రభుత్వం.
99. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆహార శుద్ధి పరిశ్రమలు.
100. జపాన్ పర్యటనలో కూడా తెలంగాణ రాష్ట్రం కోసం పెట్టుబడులు తెస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ సర్కార్.అనీ 100 అభివృద్ధి కార్యక్రమాల గురించి జాబితా చూపెట్టాడు .ఈ మీడియా సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి బాలరాజ్ గౌడ్ చంద్రశేఖర్ ఇబ్రహీం రఘునాయక్ శ్రీను నాయక్ అగ్గనూర్ బస్వన్ జాంగారి రవి గంగమోని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు..

# మేడే కానుకగా సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు శుభవార్త చెప్పాలి.

**రాష్ట్ర ప్రభుత్వ జీవో నెంబర్ ఇరవై రెండు గెజిట్ చేసి అమలు చేయాలి.**

**ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో కే సి హెచ్ పి డీజీఎం వి మదన్ నాయక్ కి వినతి పత్రం అందజేసిన కాంట్రాక్ట్ కార్మికులు.**

**పెహల్గాం అమరులకు నివాళులర్పించారు.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 28,**మేడే కానుకగా సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వ జీవో నెంబర్ ఇరవై రెండు గెజిట్ చేసి అమలు చేయాలనీ కోరుతూ సోమవారం ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో కే సి హెచ్ పి డీజీఎం వి మదన్ నాయక్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి వేతనాల పెంపుకై వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న పరిస్థితనీ గొర్రె తోక బెత్తెడు అన్నట్లుగా వేతనాలు పెరగక నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశం అంటుతున్న నేటి తరుణంలో వేతనాల పెంపు అనివార్యం అని రేపు ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ జీవో నెంబర్ 22 గెజిట్ చేసి అమలు చేయాలని కాంట్రాక్ట్ కార్మికులకు శుభవార్త చెప్పాలని ఆయన కోరారు. అదేవిధంగా బెల్ట్ క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులను, మక్ క్లీనింగ్ కాంట్రాక్ట్ వర్కర్లను సెమీ స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించి వేతనాలు అమలు చేయాలి, సివిల్ మేస్త్రిలను స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించాలి,ప్రతి నెల 7వ తేదీ కల్లా వేతనాలు చెల్లించాలి ,కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబ సభ్యులందరికీ ఈఎస్ఐ వైద్య సౌకర్యం కల్పించాలి, సంక్షేమ పథకాలు అమలు చేయాలి ఈ సంవత్సరం మార్చి 31వ తేదీ వరకు పిఎఫ్ లెక్కలు చూపాలి పెండింగ్ పెన్షన్ అమలు చేయాలి రక్షణ పరికరాలు యూనిఫామ్ ఇప్పించాలి అదేవిధంగా రేపు అనగా మంగళవారం సాయంత్రం సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) మరియు హెచ్ఎంఎస్ సంయుక్త నిర్వహణలో నిర్వహించనున్న చలో జిఎం ఆఫీస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కాంట్రాక్ట్ కార్మికులను కోరారు. ఈ మేరకు ఏరియాలోని వివిధ గనులు డిపార్ట్మెంట్లలో విస్తృత ప్రచారం నిర్వహించినట్లు కూడా ఆయన తెలిపారు. కార్యక్రమానికి ముందు టెర్రరిస్టుల దాడిలో అమరులైన పెహల్గాం మృతులకు నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.

ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్, సంజీవ రావు , ఆర్ లింగయ్య, తోడేటి వీర భద్రం, ,లక్ష్మీనారాయణ, నాగేష్, సాంబయ్య, ఆనంద్, చలపతి, కృష్ణ, వైెంకన్న, జాన్, డేగల సతీష్, నాగేశ్వరరావు, ఏలియా, టీకియా, నరసింహారావు, వెంకటయ్య, అరుణ, శ్రీలత, దుర్గ మరియు రైల్వే కాంట్రాక్ట్ రైల్వే కార్మికులు కె రవికుమార్, కే గురుమూర్తి, కె వీర్రాజు, వి శంకర్, ఎం సాంబశివరావు, ఎం వెంకటేశ్వర్లు, ఐ గోపి, జి సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు



## సీఐ ఎం. నాగరాజుని సన్మానించిన, శుభాకాంక్షలు తెలియజేసిన భద్రాచలం బ్లడ్ ఆర్గనైజర్స్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 28,**భద్రాచలంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పట్టణ సీఐ ఎం.నాగరాజుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన భద్రాచలం బ్లడ్ ఆర్గనైజర్స్. అలాగే భద్రాచలం ట్రాఫిక్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై తిరుపతిని కూడా పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బ్లడ్ ఆర్గనైజర్ మహమ్మద్ సింధా, కొప్పుల మురళి, మల్లెల లోకేష్, గాడి. విజయ్, ఎస్.కె మస్తాన్ పాల్గొన్నారు.

## పరీక్ష భయం పోగొట్టేందుకే నమూనా పరీక్షలు......!

- మాగంటి ప్రసాద్ బాబు రమేష్ బాబు....!
- విజయవంతమైన లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల ఎంసెట్ మోడల్ పరీక్ష.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 28,**విద్యార్థులలో పోటీ పరీక్షల భయాన్ని పోగొట్టేందుకు ముందస్తు మోడల్ పరీక్షలు ఎంతగానో దోహదపడతాయని లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు రమేష్ బాబులు అన్నారు. సోమవారం లిటిల్ ఫ్లవర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంసెట్ మోడల్ పరీక్ష పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఎంసెట్ మోడల్ పరీక్షలను నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా మూడు దఫాలుగా ఈ మోడల్ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పరీక్షకు విద్యార్థుల నుండి అపూర్వ స్పందన లభిస్తుందని 110 మంది విద్యార్థులు ఈ మోడల్ పరీక్షకు హాజరయ్యారని అన్నారు. విద్యార్థులు మానసిక ధైర్యంతో ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలకు హాజరు కావాలని తద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని ప్రసాద్ బాబు రమేష్ బాబులు విద్యార్థులకు సూచించారు . ఎంసెట్ కోచింగ్ లో అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే తయారుచేసిన ప్రశ్నాపత్రం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల గణితం అధ్యాపకులు ఎండి బషీర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాచలం మండలం బిజెపి నూతన కమిటీ ప్రతిపాదన సమావేశం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 28,**భద్రాచలం ప్రభారి గూనూరు రమణగారి ఆద్వర్యం లో పేర్లు ప్రతిపాదించారు. ఇద్దరు ప్రధాన కార్యదర్శులు, 8 మంది ఉపాధ్యక్షులు, 8 మంది కార్యదర్శులు, ఇద్దరు కోశాధికారలు,7 మంది మోర్చా ప్రెసిడెంట్ లు మొత్తం 27 మందిని ప్రతిపాదన చేసి జిల్లా కమిటీ కి,ప్రభారి గూడూరు రమణ ద్వారా పంపటం జరిగింది.

ఈ సమావేశం లో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు, సీనియర్ నాయకులు ముళిశెట్టి రాంమోహన్ రావు,చెల్లుబోయిన వెంకన్న, మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, ముత్యాల చంద్రశేఖర్, కుప్ప మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత పిఎసిఎస్ డైరెక్టర్ కుమార్



**ఏప్రిల్ 28 (సికె న్యూస్ )చేగుంట :**నార్సింగి మండలం భీమ్రావుపల్లి విలేజ్ లో ఇటీవల మరణించిన కొంగల రాజయ్య. విషయం తెలుసుకున్న దుబ్బాక ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు వారి కుటుంబానికి 50 కేజీ బియ్యం సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ డైరెక్టర్ గరిజాల కుమార్ కిష్ట రాములు కాపు నవీన్ కాప్ సునీల్ వర్మ మంగ రవీందర్ కొంగల రాజేష్ కొంగల కిష్టయ్య అంజయ్య కొంగల్ నర్సింలు స్వామి సత్యనారాయణ కొంగల పోచయ్య తదితరులు పాల్గొన్నారు

# భూ భారతి చట్టంతోనే రైతుల భూ సమస్యల పరిష్కారం



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం** -భూ భారతి చట్టంతోనే రైతుల భూ సమస్యల పరిష్కారం అవుతాయని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ్ రెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సత్తుపల్లి పట్టణం-రాణి సెలబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ లో 2025 భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు. రైతుల సంక్షేమాభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టం తీసుకువచ్చిందని, భూ వివాదాల సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం ఎంతగానో దోహదపడుతుందని, నూతన చట్టం భూ భారతి గురించి క్లుప్తంగా రైతులకు వివరించారు.ప్రజలకు ఎలాంటి భూ వివాదాలకు తావులేకుండా రైతులకు సంబంధించిన భూముల పై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం పలు కొత్త అంశాలను పొందుపరుస్తూ నూతన ఆర్ ఓ ఆర్ తెచ్చిందన్నారు..ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి చట్టం అమలు చేస్తున్నట్లు తెలిపారు.భూ భారతి 2025 చట్టంలో చాలా పకడ్బందీగా ఏర్పాటు చేశారని తెలిపారు..ప్రభుత్వం ఆధార్ తరహాలో భవిష్యత్తులో భూమికి సంబంధించి సర్వే చేసి కొలతలు, హద్దుల వంటి సమగ్రమైన వివరాలతో తీసుకుని రాబోతుందని పేర్కొన్నారు..భూముల రికార్డుల్లో ఏదైనా తప్పులు జరిగి ఉంటే ఈ చట్టం ద్వారా సవరణకు అవకాశం కల్పిస్తారన్నారు..భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు..ఎకరాకు రూ.2500 మ్యూటేషన్ రుసుము ఉంటుందన్నారు.ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న సాదా బైనామాల పరిష్కారం ఈ చట్టం ద్వారా వేగవంతం కావడంతో పాటు,వారసత్వ భూముల మ్యూటేషన్ను గడువులో పూర్తిచేయడం,హక్కుల సంక్రమణను అధికారికంగా నమోదు చేయడం ద్వారా వ్యవస్థ మరింత బలోపేతం,నిబద్ధతతో పని చేస్తుందని ఖమ్మం ఎంపీ, సత్తుపల్లి ఎమ్మెల్యే,ఖమ్మం కలెక్టర్ గార్లు తెలిపారు..భూసమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తోందని తెలిపారు,ఇంటి స్థలాలు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు, భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయసహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణను శాస్త్రీయంగా చేస్తూనే, మోసపూరితంగా పొందిన ప్రభుత్వ భూముల పై పట్టాలను రద్దుచేసే అధికారం ఈ చట్టం ద్వారా కల్పించబడిందని, భూభారతి రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా నిలుస్తోందని పేర్కొన్నారు. గ్రామాల్లో మండల వ్యవసాయాధికారుల సహకారంతో రైతు వేదికల వద్ద రెవెన్యూ సదస్సులు నిర్వహించి, ఈ చట్టం పై అవగాహన కార్యక్రమాలు చేపడతామని, భూసమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టం పై అవగాహనను ఏర్పరచుకోవాలని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు...ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ గారు, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కల్లూరు ఆర్ డి ఓ,సత్తుపల్లి ఎంపిడిఓ,సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు, పట్టణం, మండలం కాంగ్రెస్ పార్టీ నాయుకులు,గ్రామ నాయుకులు, కార్యకర్తలు,రైతులు, రెవున్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## విద్యా ప్రదాత వాసుపల్లి గణేష్ కుమార్



**పేద విద్యార్థికి రూ. 10 వేలు ఆర్థిక సాయం**

**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఏప్రిల్ 28 :** అన్ని దానాలలో విద్యాదానం ప్రధానమైనది. ప్రజా సేవకుడిగా ఒకపక్క కనిపించే మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ విద్యా ప్రదాతగా ఎంతోమంది పేద విద్యార్థులకు చేయూతనందించడంలో ఆదర్శంగా నిలుస్తున్నారు. 27వ వార్డుకు చెందిన పందిరి ఆశిష్ కు కాలేజీ ఫీజు నిమిత్తం రూ.10 వేలు సొంత నిధులతో నగదును అందజేశారు. ఆశీలమెట్ట కార్యాలయంలో సోమవారం ఉదయం 27వ వార్డు అధ్యక్షుడు సర్వేశ్వర రెడ్డి, వైసీపీ అధ్యక్షుడు సహాయంతో వాసుపల్లి గణేష్ కుమార్ ని కలిశారు. పేద ప్రజలను ఆదుకోవడంలో ఆపద్బాంధవుడిగా, విద్యార్థులకు విద్యా ప్రదాతగా సేవలందించే వాసుపల్లి గణేష్కుమార్ తనదైన శైలిలో స్పందించి తక్షణమే 10 వేలు నగదును ఆర్థిక సాయం చేశారు. మంచి ఉన్నత స్థాయికి ఎదిగి, పదిమందికి సహాయం అందించాలని వాసుపల్లి గణేష్ కుమార్ ఆ విద్యార్థికి ప్రోత్సాహం అందించారు. ఆరోగ్య ప్రదాతగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ యొక్క పేదలకు అందిస్తే.. ఆయన వారసుడిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని ఫీజు రియంబర్స్మెంట్లు, మెడికల్ కళాశాలలు నిర్మాణం, అమ్మఒడి పేరుతో లక్షలాదిమంది తల్లులకు రూ.15 వేలు అందించిన వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. నేడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం విద్య, వైద్యం, ఉపాధి కల్పించడంలో పూర్తిగా విఫలమయిందని దుయ్యబట్టారు. కనీసం సూపర్ సిక్స్ లో ఒక పథకాన్ని కూడా అమలు చేయలేని చంద్రబాబు పవన్ కళ్యాణ్ లు అబద్దాల హామీలతో అందలం ఎక్కారని విమర్శించారు. అడ్డదారుల్లో విశాఖ నగర మేయర్ స్థానాన్ని కైవసం చేసుకొని విజయోత్సవ సంబరాలు నిర్వహించుకోవడం సిగ్గుచేటు అన్నారు. కార్యక్రమంలో

27 మాజీ కార్పొరేటర్ పద్మనాభం అమ్మాజీ, 30 వార్డు ఇంచార్జి దశమంతల చిన్ని, సౌత్ ఎస్సీ సెల్ ఆకుల శ్యామ్, నారాయణ మూర్తి, చింతకాయల వాసు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజితోత్సవ సభ కు తరలివచ్చిన అందరికీ అభినందనలు.

**- వనమా రాఘవేంద్రరావు.**

**వరంగల్ బిఆర్ఎస్ రజితోత్సవ సభ సక్సెస్.**

**కొత్తగూడెం నుంచి భారీగా తరలివచ్చిన అందరికీ అభినందనలు.**

**కొత్తగూడెం గడ్డ... బి ఆర్ఎస్ అడ్డ. నిరూపించిన బిఆర్ఎస్ శ్రేణులు.**

**బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 28,**పాల్వంచలో బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ బహిరంగ సభ విజయవంతం అయ్యేందుకు సహకరించిన నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, కార్యకర్తలకు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు సోమవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. వనమా వెంకటేశ్వరరావు 40 సంవత్సరాలు కాలంగా కొత్తగూడెం నియోజకవర్గం నుండి నాలుగు సార్లు శాసనసభ్యులుగా, మంత్రిగా పదవులు నిర్వహించడమే కాకుండా నియోజకవర్గ పరిధిలోని అర్హులైన పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం లో ప్రతి ఇంటిత ప్రత్యక్ష సంబంధం కలిగి ఉండటమే కాక, అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ మనల్ని పొందిన మహా వ్యక్తి అని కొనియాడారు. గత నాలుగు రోజులుగా బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ గ్రామాన పర్యటించి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న బి ఆర్ఎస్ పార్టీ రజితోత్సవ మహాసభలకు హాజరుకావాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. భారత దేశ చరిత్ర లోనే కనివిని ఎరుగని రీతిలో సభ విజయవంతమయిందని పేర్కొన్నారు. తన నలభై ఏళ్ళ రాజకీయ జీవితంలో ఇలాంటి సభ ను చూడలేదని, సభతో న భవిష్యత్ అన్న రీతిలో ప్రజలు స్వచ్ఛందంగా లక్షలాదిగా తరలిరావడం ఆనందంగా ఉందన్నారు. ఉద్యమ నేత మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ కు ప్రజలు బ్రహ్మరథం పట్టారని, తెలంగాణలో బి ఆర్ ఎస్ పార్టీకి తిరుగులేదని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ బీజేపీ పార్టీలని బొంద పెట్టడం ఖాయమని హెచ్చరించారు. కొత్తగూడెం నియోజక వర్గం నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడం హర్షణీయమన్నారు.. నా పై ఎంతో నమ్మకం, విశ్వాసం తో సభకు వచ్చిన ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు చేసినా బయటపడేది లేదని హెచ్చరించారు. మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్, వర్కింగ్ కే టి ఆర్ నేతృత్వంలో కష్టపడి పని చేసి కొత్తగూడెం నియోజక వర్గంలో పార్టీని పునర్వైభవం దిశగా తీసుకు వస్తాం.. వరంగల్ సభను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు సహకరించిన కొత్తగూడెం గులాబీ శ్రేణులకు, ప్రజలకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు..



## జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు వెంటనే ఇవ్వాలి.

**కె. అనిల్ రెడ్డి, టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / చంద్రుగొండ ప్రతినిధి, (సాయి కౌశిక్ ),ఏప్రిల్ 28,**అర్హులైన జర్నలిస్టులందరకు అక్రిడేషన్ కార్డులను వెంటనే ఇవ్వాలని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అనిల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండల కేంద్రంలో అన్నపరెడ్డిపల్లి చంద్రుగొండ మండలాలకు చెందిన జర్నలిస్టులకు టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ.... వచ్చే నెలలో జరిగే టీ డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా మహాసభలకు జర్నలిస్టులను సిద్ధం చేసేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలన్నారు. అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రామిశెట్టి సైదయ్య, సంఘం సభ్యులు నేరెళ్లకుంట సుధాకర్ రావు, కుంజా వెంకటేష్, బొగ్గుల శివ నాగిరెడ్డి, ఎస్ కే జాఫర్, ఆకుల శివ, వీర రాఘవ, రమేష్, రబ్బాని, ఎండి పాషా, తాలూరి రామదాసు, ప్రసాద్, శ్రావణ్,

## ముమ్మరంగా పోలీసుల తనిఖీలు



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఏప్రిల్ 28 :** పహాల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాలు మేరకు సాయంత్రం ఆర్టీసీ కాంప్లెక్స్ తో పాటు పలు ప్రాం తాలలో టూటౌన్ సీఐ వీవీసీఎం ఎర్రం నాయుడు ఆధ్వర్యంలో ముమ్మరంగా తనిఖీలు నిర్వ హించారు. ప్రయాణికుల బ్యాగు లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎక్కడికి వెళ్తున్నారు, ఏ పని మీద ఇక్కడకి వచ్చారు.. అని పలువురి నుంచి వివరాలు సేకరించారు. చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ మద్యం, గంజాయి వంటి మాదక ద్రవ్యాల రవాణా జరగకుండా తనిఖీలు నిర్వహించారు. ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానస్పదంగా సంచరిస్తే తమకు సమాచారం ఇవ్వాలని సీఐ ఎర్రం నాయుడు సూచించారు. అనుమానిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దని తెలిపారు. ప్రజ లందరూ పోలీసులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు మన్మథరావు, సతీష్, శంకర్, సింహాచలం ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కోడిపందాలు, పేకాట, బెట్టింగులు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే కఠిన చర్యలు.

- రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి : ఎస్పీ రోహిత్ రాజు
- దమ్మపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / దమ్మపేట, ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 28,**సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు దమ్మపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. కోడిపందాలు, పేకాట, బెట్టింగు లు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాల కదలికలపై నిఘా పెంచి దొంగతనాల కట్టడికి కృషి చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నివారణ చర్యలను చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట సిఐ నాగరాజు రెడ్డి,దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక సేవా కార్యకర్త మధుమోహన్రావును అభినందించిన కలెక్టర్



**పలమనేరు ఏప్రిల్ 28 సి కె న్యూస్.:** సామాజిక సేవా కార్యకర్త మధుమోహన్రావు, ఈరోజు పలమనేరు మున్సిపాలిటీలో కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే సందర్భంగా, మధుమోహన్రావు నేషనల్ హ్యూమన్ రైట్స్అండ్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ నేషనల్ జనరల్ సెక్రెటరీ సుమిత్ కుమార్ ను శాలువా కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా, కలెక్టర్ మధుమోహన్రావు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఇదేవిధంగా కంటిన్యూ చేయాలని ప్రశంసించారు.

## కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచేదాకా పోరాటం ఆగదు

- ప్రభుత్వం వేతనాల పెంపుకై వెంటనే చర్యలు తీసుకోవాలి
- ఈనెల 30న హెడ్ ఆఫీస్ ముందు జరిగే దీక్ష, మహాధర్నాను జయప్రదం చేయండి



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, (వెంకటేష్) ఏప్రిల్ 28,** ఇల్లందు సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికుల మస్టర్ అడ్డా వద్ద కార్మికులతో మీటింగ్ జరిగింది. ఈ మీటింగ్ లో జేఏసీ నాయకులు షేక్ యాకుబ్ షావలి రామ్ సింగ్ రఘు పాయం వెంకన్న పాల్గొని మాట్లాడుతూ మేడే ఒకటినా కార్మికుల దినోత్సవం సందర్భంగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్మికుల జీతాలపై పెంపు ప్రకటన చేయాలని కోరారు. ఈనెల 30న కాంట్రాక్టు కార్మికుల ఒకరోజు నిరసన దీక్ష, మహా ధర్నా ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వంపై సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి పెంచుతామని అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూలి సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను దోచుకుంటుంది. కోల్ ఇండియా ఒప్పందాలు సైతం అమలు చేయకుండా కాంట్రాక్ట్ కార్మికులను వెట్టిచాకిరికీ గురిచేస్తుంది. గతసమ్మె సందర్భంగా సింగరేణి యాజమాన్యం లేబర్ కమిషనర్ సమక్షంలో చేసుకున్న అగ్రిమెంటు సైతం అమలు చేయడం లేదు. ఈ స్థితిలో సింగరేణి వ్యాప్తంగా మళ్లీ పోరాటం చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయించింది, దానిలో భాగంగా ఈ నెల 30వ తేదీన కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు నిరసన దీక్ష మహా ధర్నా చేపట్టాలని నిర్ణయించింది. మే డే రోజున వేతనాలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈనెల 30న జరిగే నిరసన దీక్ష మహాధర్నాలో సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# భూ భారతి రైతులకు శ్రీరామరక్ష.

- భూ భారతిలో ప్రతీ భూ సమస్యకు శాశ్వత పరిష్కారం.
- నాలుగు గోడల మధ్య స్వార్థ పూరితంగా తెచ్చిన చట్టం కాదు.
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.
- అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ.
- అశ్వారావుపేటలోని శ్రీ శ్రీ కళ్యాణ మండపంలో భూ భారతి చట్టం పై నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ అశ్వారావుపేట, ప్రతినిధి (సాయి కౌశిక్ ),ఏప్రిల్ 28,** భూ భారతి చట్టంలో ప్రతీ భూ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని... ధరణిలా ఇది నాలుగు గోడల మధ్య తెచ్చిన స్వార్థ పూరిత చట్టం కాదని.... రైతులకు భూ భారతి చట్టం శ్రీరామ రక్ష అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. భూ భారతి – 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం శ్రీ శ్రీ కళ్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఈ చట్టం చేసేముందు రైతుల కష్టం గురించి ఆలోచించి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఆ కమిటీ సూచనలను పరిగణనలోకి తీసుకొని రైతులకు శ్రీరామరక్షలా నిలిచే విధంగా భూభారతి –2025 చట్టాన్ని రూపొందించామని తెలిపారు. గతంలో నాలుగు గోడల మధ్య స్వార్థపూరితంగా తయారుచేసిన ధరణి చట్టానికి మూడేళ్లు గడిచినా నియమనిబంధనలు రూపొందించ లేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు మండలాల్లో తొలివిడత ప్రయోగాత్మకంగా అమలు చేసి అన్ని వివరాలు, దరఖాస్తులు సేకరిస్తున్నామని, జూన్ 2 నాటికి వీలైనన్ని సమస్యలు పరిష్కరించి , అర్హులైన వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను పట్టాలుగా అందజేస్తామని తెలిపారు. ఇందులో భాగంగా ఖమ్మం జిల్లాలో నేలకొండపల్లి మండలాన్ని పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినట్లు వివరించారు. భూ యజమానులకు న్యాయం జరిగేలా తహశీల్దార్ మొదలు కొని సీసీఎల్ఏ వరకు ఐదంచెల వ్యవస్థను అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు. సీసీఎల్ఏ వద్ద కూడా న్యాయం జరగలేదని భావిస్తే ట్రిబ్యునల్ ను ఆశ్రయించవచ్చన్నారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అవసరమైనన్ని ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో వచ్చేనెల 10వ తేదీకల్లా రెవెన్యూ ,గ్రామ పరిపాలనాధికారులు ప్రజలకు పూర్తిగా అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. తప్పుచేసే అధికారుల పై చర్యలకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. గతంలో రైతు బంధు కోసం గులాబీ రంగు కార్యకర్తల కు భూమి లేకపోయినా పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చారని, సక్రమంకాని అటువంటి అక్రమాలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు మరిన్ని సేవలు అందేలా రెవెన్యూ వ్యవస్థ పనిచేస్తుందని ఏ పార్టీ కార్యకర్త అనే పక్షపాతం లేకుండా ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు చట్టం ఒక చుట్టంలా ఉపయోగపడేలా చూస్తామని మంత్రి పొంగులేటి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## సింగరేణి ప్రాంతాల్లో 102 చెరువుల నిర్మాణం, పూడిక తొలగింపు.



- నీటి బిందువు - జలసింధువు కార్యక్రమంలో భాగంగా సింగరేణి భారీ సన్నాహాలు.
- ఇప్పటికే 20 శాతం చెరువుల నిర్మాణాలు పూర్తి
- కనీస చెరువు వైశాల్యం ఒక హెక్టారు ఉండేలా చర్యలు.
- సమీక్ష సమావేశంలో సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్.
- సింగరేణి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జల వనరుల సంరక్షణ ఉద్యమం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 28 ,**సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాల పెంపుదల లక్ష్యంగా సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ "నీటి బిందువు జల సింధువు" పేరుతో ఈ నెల ప్రారంభించిన మినీ చెరువుల నిర్మాణం వేగవంతంగా సాగుతోంది. మే 15 నాటికి సింగరేణి వ్యాప్తంగా మొత్తం 12 ఏరియాల్లో 62 కొత్త చెరువుల నిర్మాణం, 40 చెరువుల్లో పూడిక తొలగింపు పూర్తి చేయాలని ఛైర్మన్ .ఎన్.బలరామ్ ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సోమవారం సాయంత్రం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన అన్ని ఏరియాల జీఎంలకు, సంబంధిత పర్యావరణ, సివిల్ శాఖల అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు.

ఇప్పటికి 20 శాతం పైగా పనులు పూర్తయ్యాయని, పనులను మరింత వేగిర పరుస్తూ మే 15 నాటికి మొత్తం చెరువుల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. రానున్న వర్షాకాలంలో సింగరేణి నిర్మించిన ఈ చెరువుల్లో నీరు పుష్కలంగా చేరే విధంగా తగు సివిల్ పనులు పూర్తి చేయాలన్నారు. రక్షణ చర్యలుగా మినీ చెరువుల చుట్టూ కంచెలు ఏర్పాటు చేయాలని కూడా సూచించారు. సింగరేణి సమీప గ్రామాలలో భూగర్భ జలాలు పెంచడం కోసం తీసుకున్న ఈ బృహత్ కార్యక్రమాన్ని ప్రతి ఏరియా జీఎం ప్రత్యేక శ్రద్ధతో విజయవంతం చేయాలని సూచించారు.

తొలుత 50 మినీ చెరువులు నిర్మించాలని భావించినప్పటికీ, గనుల ప్రాంతంలో ఉన్న అవకాశాల ను పరిగణలోకి తీసుకొని వీటి సంఖ్యను 62 కు పెంచారు. అలాగే ఇప్పటికే ఉన్న 40 చెరువుల్లో నీటి సామర్థ్యం పెంపుదలకు పూడిక తొలగింపు పనులు చేపట్టాలని నిర్ణయించారు. సింగరేణి లో గతంలో కేవలం అక్కడక్కడ చెరువుల పూడికను కొన్ని ఏరియాలో తీసిన దాఖలాలు ఉన్నాయి కానీ ఈ విధంగా పెద్ద ఎత్తున చెరువుల నిర్మాణాన్ని చేపట్టడం గతంలో ఎన్నడూ జరగలేదు. ఈ చెరువుల నిర్మాణం సింగరేణి సమీప ప్రాంత భూగర్భ జలాల పెంపుదలకు ఎంతగానో ఉపయోగపడే అవకాశం ఉంది.

ఏరియాల వారీగా సింగరేణి కొత్తగా చేపడుతున్న 62 మినీ చెరువుల వివరాలు. మందమర్రి లో 10 మినీ చెరువులు, కొత్తగూడెంలో 8, భూపాలపల్లిలో, రామగుండం–1లో, రామగుండం–2లో, ఇల్లందు, మణుగూరు, శ్రీరాంపూర్, బెల్లంపల్లి, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రాలలో ఏరియాకు 5 మినీ చెరువుల చొప్పున, రామగుండం–3 ఏరియాలో 4 మినీ చెరువులను సింగరేణి యాజమాన్యం నిర్మిస్తోంది.

సోమవారం నాటి సమీక్ష సమావేశం ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ తో పాటుకొత్తగూడెం కార్పోరేట్ నుండి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ మరియు పా కొప్పుల వెంకటేశ్వర్లు, హైదరాబాద్ కార్యాలయం నుంచి సింగరేణి అటవీ శాఖ అడ్వైజర్ మోహన్ పరిగిన్, పర్యావరణ శాఖ జనరల్ మేనేజర్ సైదులు, ఏరియాల నుండి అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, పర్యావరణ, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అనుమానస్పదంతో యువకుడు మృతి




**ఏప్రిల్ 28, సి కే న్యూస్)చేగుంట:** అనుమానాస్పదం తో వ్యక్తి మృతి చెందిన సంఘటన చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి వివరాల మేరకు చేగుంట మండలం కన్యారం గ్రామం లో జరిగింది, గ్రామానికి చెందిన వడ్డే హరి( 21) ఈరోజు ఉదయం ఎనిమిది గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు రాయి కొట్టడానికి వెళ్లిన హరి,కన్యారం ప్రభుత్వ పాఠశాల సమీపములో గల ఐటెన్షన్ టవర్కు కు ప్లాస్టిక్ తాడుతో ఉరి పెట్టుకొని వేలాడుతూ చనిపోయి ఉన్న నాడు విషయం గ్రామస్తులు చూడగా,గ్రామస్తులు చేగుంట పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగా వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న చేగుంట ఎస్ ఐ జి, చైతన్య కుమార్ రెడ్డి, కేసు నమోదు చేసి పంచనామా అనంతరం శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ,అతని మరణం పై అనుమానం కలదని కుటుంబ సభ్యులు తెలపగా, ఇట్టి విషయములో పూర్తి వివరాలు తెలుసుకొని మీకు తగిన న్యాయం చేస్తానని వారు తెలిపారు

## పెద్ద శివనూరులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను పరిశీలించిన, ఎంపీఓ ప్రశాంత్



**ఏప్రిల్ 28 (సి కే న్యూస్) చేగుంట:** చేగుంట మండలం పెద్ద శివునూర్ గ్రామంలో సోమవారం నాడు ఇందిరమ్మ ఇండ్లను క్షేత్రస్థాయిలో చేగుంట ఎంపీఓ ప్రశాంత్, పెద్ద శివనూర్ కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీతో కలిసి పరిశీలించారు, లబ్ధిదారుల జాబితా చూస్తూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎంపికైన వారి ఇళ్లస్థలాలను, ఇండ్లను ఆయన పరిశీలించారు,ఈ కార్యక్రమంలో పెద్ద శివనూర్ గ్రామ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు అన్నం ఆంజనేయులు, ముదాం నాగరాజు, తలారి మహేందర్, అప్పల శ్రీనివాస్, ఎర్ర సిద్ధరాములు, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు

## ప్రమాదవశత్తు చెరువులో పడి యువకుడు మృతి



**ఏప్రిల్ 28 (సి కె న్యూస్) చేగుంట :**చేగుంట మండల్ బోనాల కొండాపూర్ గ్రామానికి చెందిన బుర్కా హర్షవర్ధన్ వయస్సు 17 సంవత్సరాలు, ప్రమాదవశుత్తు చెరువులో పడి మరణించారు చేగుంట ఎస్సై చైతన్య రెడ్డి వివరాల మేరకు, బుర్క హర్షవర్ధన్, కులము ఎస్సీ మాల, సోమవారం కులస్తుల దశదినకర్మ కార్యక్రమంలో భాగంగా గ్రామ పెద్ద చెరువులో నందు స్నానాలు చేస్తుండగా మధ్యాహ్నం ఒకటిన్నర గంటల సమయంలో నరసయ్య కుమారుడు అయినా బుర్కా హర్షవర్ధన్ వయసు 17 సంవత్సరములు ,వృత్తి ఇంటర్ విద్యార్థి ప్రమాదవశాత్తు చెరువు నీటిలో మునిగిపోయినాడు వెంటనే నీటిలో నుండి బయటకు తీయగా అపస్మారక స్థితిలో హుటాహుటిన, నర్సింగ్ చారి హాస్పిటల్ కి తీసుకువెళ్లగా అక్కడ డాక్టర్ పరీక్షించి మరణించడని వారు తెలిపారు ఇట్టి విషయంలో, బుర్కా రాజు ఫిర్యాదు మేరకు, చేగుంట ఎస్సై జి చైతన్య కుమార్ రెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు

## ఎర్నిమాంబకు ప్రత్యేక పూజలు



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఏప్రిల్ 28 :** కాన్వెంటు కూడలిలో వెలసిన ఎర్నిమాంబ అమ్మవారి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఈవో డీ వీ ఎస్ సురేష్ బాబు ప్రత్యేక అలంకరణలో ఆలయ అర్చకులు ఎర్నిమాంబ అమ్మవారు నేతృత్వంలో పులఖండం శ్రీకాంత్ శర్మ ఉదయం నుంచి అమ్మవారికి కుంకుమ పూజలు, విశేషార్చనలు,అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి వాసుపల్లి విజయమ్మ అమ్మ వారికి ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులకు ప్రత్యేక ఉచిత దర్శనాలతో పాటు రూ.10, రూ.50 ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు.భక్తుల మౌలిక వసతులపై ఈవో సురేష్ బాబు ప్రత్యే చర్యలు చేపట్టారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఎర్నిమాంబ ఆలయ కమిటీ చైర్మన్ లండా రమణ, సిబ్బంది రామకృష్ణ, ప్రసాద్,ట్రస్టు సభ్యులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు భక్తుల సౌకర్యాలను పర్యవేక్షించారు.

## నీట్ ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి.......

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి
- 6 పరీక్షా కేంద్రాల్లో 2739 మంది విద్యార్థులకు ఏర్పాట్లు
- నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -28:**
వైద్య కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం మే 4న జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్షను జిల్లాలో పకడ్బందీగా ఏర్పాట్లు చేసి నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.
సోమవారం అదనపు కలెక్టర్, అదనపు డిసిపి ప్రసాద రావు తో కలిసి, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మంజిల్లా పరిధిలో మే 4న జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష రాసే 2739 మంది విద్యార్థుల కోసం 6 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించామని అన్నారు.
పరీక్షకు ఒక రోజు ముందే పరీక్షా కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎక్కడా ఎటువంటి మాల్ ప్రాక్టీస్ నమోదు కాకుండా జాగ్రత్తలు వహించాలని, సీసీటీవీ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పరీక్షను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని అన్నారు.
మే 4న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1-30 నిమిషాల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఇవ్వాలని, మధ్యాహ్నం 1-30 నిమిషాలకు గేట్ మూసి వేయడం జరుగుతుందని, 1-40 లోపు విద్యార్థులు డాక్యుమెంట్ వెరిఫికేషన్ (ఐడి కార్డు అలాటెడ్ సెంటర్) పూర్తి చేసుకుని పరీక్ష హాల్ కు చేరుకోవాలని సూచించారు. నీట్ ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జరుగుతుందని అన్నారు.
ఈ సమావేశంలో నీట్ జిల్లా నోడల్ అధికారి నరేంద్ర కుమార్, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, ఎస్ఇ ట్రాన్స్కో శ్రీనివాసా చారి, తహశీల్దార్లు రవి కుమార్, రాంప్రసాద్, విల్సన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.
- ప్రతి కొనుగోలు కేంద్రం లో ప్యాడి క్లీనర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి.
- సీరియల్ నెంబర్ ప్రకారం రైతుల దగ్గర నుంచి పంట కొనుగోలు చేసి, మిల్లులకు తరలించాలి.
- పెనుబల్లి మండలంలో క్షేత్రస్థాయిలో పర్యటించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/పెనుబల్లి ఏప్రిల్- 28:**
కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని పారదర్శకంగా కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.
సోమవారం జిల్లా కలెక్టర్, పెనుబల్లి మండలంలో పర్యటించారు. రామచంద్రరావు బంజర్ గ్రామంలోని దుర్గా గ్రామ సమాఖ్య ఐకేపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సేకరించిన ధాన్యం లారీలకు లోడ్ చేసే ప్రక్రియ రిజిష్టర్లు నమోదు, ధాన్యం తేమశాతం, గన్నీ బ్యాగుల లెక్కలను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని, ప్రతి కొనుగోలు కేంద్రంలో బోర్డు ఏర్పాటు చేసి ఇప్పటి వరకు టార్పాలిన్ పట్టాలు, గన్నీ బ్యాగులు ఎన్ని ఉన్నాయో స్పష్టమైన వివరాలు ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న రైతులతో కలెక్టర్ ముచ్చటించారు. తాలు లేకుండా, తేమ సరిగా వచ్చిన ధాన్యాన్ని రైతులు తీసుకువస్తే ఒక కిలో కూడా తరుగు లేకుండా పూర్తి ధర అందిస్తామని తెలిపారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం వచ్చింది, ఎంత మొత్తాన్ని మిల్లులకు పంపించారో అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం నిల్వలు సమయానికి మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.
ప్రతి కేంద్రంలో నిల్వల పరిస్థితిని ప్రతిదినం సమీక్షిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు.
రైతులకు అవరోధాలు లేకుండా, సాఫీగా కొనుగోలు ప్రక్రియ కొనసాగేందు, నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని, తాలు లేకుండా ప్యాడీ క్లీనర్ ద్వారా శుభ్రం చేయాలని , నాణ్యత ప్రమాణాలు రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు.
ధాన్యం తరలింపు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ సమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని సూచించారు. రవాణా సమస్య రాకుండా అవసరమైన లారీలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు . ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డేటా ఎంట్రీ చేయాలని అన్నారు.
ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట పెనుబల్లి మండల తహసీల్దార్ గంటా ప్రతాప్ రెడ్డి, ఎంపీఓ ఉపేంద్రయ్య, వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు నరేష్, ఏపీఓ జ్యోతి ప్రసన్న, రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలం లోపు మురుగు నీటి పైప్ లైన్ పనులు పూర్తి చేయాలి...

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు
- ఖమ్మం నగరంలో భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -28:**
ఖమ్మం నగరంలో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులలో భాగంగా మురుగు నీటి పైప్ లైన్ పనులు రాబోయే వర్షాకాలం లోగా పూర్తిచేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.
సోమవారం మంత్రి, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి స్థానిక బైపాస్ రోడ్ ను సందర్శించి అక్కడ జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను పర్యవేక్షించారు.
ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ అమృత్ 2.0 పథకం క్రింద దాదాపు 189 కోట్ల 50 లక్షలతో చేపట్టిన భూగర్భ మురుగు నీటి పారుదల వ్యవస్థ పనులు నిర్మాణంలో ఉన్నాయని, ఈ పథకంలో బాగంగా ఖానాపురం ఊర చెరువు నుండి ధంసలాపురం చెరువు వరకు 9.6 కిలో మీటర్ ల మురుగు నీటి పైప్ లైన్ నిర్మించి, అంతర్గత పైప్ లైన్లను అనుసంధానం చేసి మురుగునీటి శుద్ధి కేంద్రంకు తరలిస్తామని అన్నారు.
ధంసలాపురం నందు 44 మిలియన్ లీటర్ ల సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రం, పుట్టకోట నందు 9.5 మిలియన్ లీటర్ ల సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రాలను నిర్మించి శుద్ధి చేస్తారన్నారు. వర్షా కాలం వచ్చే లోపు వర్షపు నీటి కాలువ పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.
యు.జి.డి. పనులు ఎలా జరుగుతున్నాయి ఎంతవరకు వచ్చాయనే అంశాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. పనులు త్వరగా పూర్తి అవ్వడం కోసం రోజుకి అదనపు సిబ్బంది, జే.సి.బి. వాహనాలు ఉపయోగించాలని అన్నారు. రోజుకి ఎన్ని మీటర్లు పని జరుగుతుంది అనేది అధికారులు అడిగి తెలుసుకుని, ఈ రెండు నెలల్లో సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి కావాలని, వర్షాకాలంలోపు పూర్తి అయ్యేలా కార్యాచరణ చేసి పనులు చేయాలని అన్నారు.
యూ.జి.డి. పనుల పర్యవేక్షణకు మరోసారి వచ్చేసరికి ఎంత పనిచేశారు అనేది పరిశీలిస్తానని అప్పటి కల్లా వర్క్ లో ప్రోగ్రెస్ ఉండాలని పనులలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.
అనంతరం వైరా రోడ్ లోని యూజీడిని సందర్శించి ఎన్ని రోజులలో పనులు పూర్తి చేయగలుగుతాము అనే విషయమై పూర్తి నివేదిక తనకు ఇవ్వాలని అధికారులని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు సహకరించాలి...



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- భూ సేకరణలో నష్టపోతున్న బాధితులకు ప్రభుత్వంచే మెరుగైన నష్టపరిహారం.
- నేషనల్ హైవే భూసేకరణ బాధితులతో సమన్వయ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -28:**జాతీయ రహదారుల అభివృద్ధి పనులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం ఖమ్మం ఆర్డీవో కార్యాలయం లోని ఆర్డీవో ఛాంబర్ లో నేషనల్ హైవే ప్రాజెక్ట్ భూ సేకరణ బాధితులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు.
చింతకాని మండలంలోని కోదుమూరు, వందనం గ్రామాల్లో భూసేకరణ చేసే భూ యజమానులు, రైతులతో కలెక్టర్ నష్టపరిహారం పై చర్చించారు. రైతులు తమ యొక్క సమస్యలను కలెక్టర్ కు విన్నవించారు.
ఇప్పటికే జాతీయ రహదారి సూర్యాపేట దేవరపల్లి రోడ్డు వలన పొలాలు నష్టపోయి ఉన్నామని, అదే విధంగా గ్రామాల నుండి అమరావతి నాగపూర్ రోడ్డు రావడం ఈ రెండు రోడ్లు వలన గ్రామంలో చిన్న సన్న కారు రైతులు భూములు పూర్తిగా కోల్పోతున్నామని ఆవేదన తెలిపారు. కోదుమూరు, వందనం గ్రామాల రైతులు అత్యధిక నష్టపోయి ఉన్నామన్నారు. భూమిలో ఉన్న పైపులు, కట్టడాలు, ఇప్పుడు ఉన్న పంటలు సుబాబులు జామాయిలు చెట్లలను సర్వే చేసి మాకు అవార్డు కాపీ పాస్ చేసిన తర్వాత మేము కూడా సహకరిస్తామని రైతులు తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, భూ సేకరణ కు అవార్డ్ పాస్ చేసినట్లు, ప్రభుత్వ పరిధిలో ఉన్న మెరుగైన పరిహారం అందజేయుటకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక చొరవతో గ్రామాలకు ప్రత్యేకమైన సర్వీస్ రోడ్ ముంజూరుకు చర్యలు తీసుకున్నారని అన్నారు. హైవే తో మిగులు భూములకు సర్వీస్ రోడ్ వలన మంచి డిమాండ్ పెరుగుతుందని స్థానిక ప్రజలకు ఉపయోగంగా ఉంటుందని కలెక్టర్ వివరించారు.
ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, చింతకాని మండల తహసీల్దార్ అనంతరాజు, నేషనల్ హైవే అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రచార పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -28:**
తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రచార పోస్టర్లను సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి కలెక్టరేట్ లో ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు మైనార్టీ విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేసే సంస్థలుగా పనిచేస్తున్నాయని అన్నారు. పోస్టర్లు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో, ముఖ్య ప్రాంతాల్లో ప్రదర్శించాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక అగస్త్య, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి డా. బి. పురంధర్, ప్రాంతీయ సమన్వయ అధికారి వెంకటరామయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు సహకరించాలి...

**ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వ నిధులు వినియోగం..... పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి**

**ఖమ్మం జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించి కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమీక్షించిన ఎంపి, జిల్లా కలెక్టర్**

**సికె న్యూస్ ప్రతినిధిఖమ్మం, ఏప్రిల్ -28:**
ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వ నిధులు సంపూర్ణంగా వినియోగించుకోవాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు.
సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, వైరా శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.
సమావేశానికి ముందు కాశ్మీర్ లోని పహల్గామ్ లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ ఖమ్మం దిశ సమావేశంలో రెండు నిమిషాల పాటు మౌనం పాటించి, నివాళులు అర్పించారు.
దిశ సమావేశంలో ప్రస్తుతం వారి శాఖల పరిధిలో అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలపై జిల్లా సంక్షేమ అధికారి, జీఎం పరిశ్రమలు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ, మున్సిపల్ కమీషనర్ లు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, పీ.డీ. జాతీయ రహదారుల శాఖ అధికారులు నివేదికలు వివరించారు.
సమీక్ష లో పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులపై సమగ్రంగా సమాచారం అందిస్తే ఫాలో అప్ చేయడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, 6 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు పౌష్టికాహారం అందించాలని అన్నారు.
పి.ఎం.ఈ.జి.పి, ఇతర పథకాల క్రింద బడుగు, బలహీన వర్గాల ప్రజలకు లాభం చేకూర్చాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో నూతన రంగాలలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు.
అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రైవేట్ ఆసుపత్రులతో సమావేశం నిర్వహించి వాటి మురుగు నీటి నిర్వహణ పై రివ్యూ నిర్వహించాలని అన్నారు. పట్టణంలో జరిగే అభివృద్ధి పనుల గురించి ఎప్పటికప్పుడు స్థానిక ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించాలని తెలిపారు.
వైద్య శాఖ పరిధిలో ఇబ్బందులపై రిపోర్ట్ అందించాలని ఎంపీ తెలిపారు. జిల్లాలో ఎక్కడ అదనపు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అవసరం ఉన్నది, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అవసరమో ప్రతిపాదనలు అందించాలని తెలిపారు.
కేంద్ర పథకాల నుంచి వచ్చే నిధులను మరింత సమర్థవంతంగా వినియోగించు కునేందుకు అవసరమైన రిపోర్టులను అధికారులు అందించాలని అన్నారు. ప్రజా ప్రతినిదులు లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేయాలని ఎంపి అధికారులకు సూచించారు.
జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఆడపిల్లలు పుడితే పండుగ వాతావరణంలో వేడుకలు నిర్వహించే దిశగా జిల్లా యంత్రాంగం తరుపున స్వీట్ బాక్స్ తో వెళ్ళి సదరు కుటుంబ సభ్యులను అభినందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం, ఖమ్మం నగరంలో షాపింగ్ మాల్స్ లలో దివ్యాంగులకు అనుకూలంగా ఉండేలా ర్యాంప్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం, ఇతర పథకాలపై విస్తృతంగా యువతకు, మహిళలకు అవగాహన కల్పించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా మహిళల కోసం ఇందిర మహిళ శక్తి, ప్రత్యేక పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సంయుక్తంగా వినియోగించు కుంటూ వ్యాపార యూనిట్ల స్థాపనకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.
పి.ఎం.ఈ.జి.పి, ఇతర పథకాలలో వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి అర్హులకు యూనిట్ మంజూరు చేయాలని, బ్యాంకుల దగ్గర అధికంగా పెండింగ్ ఉండకుండా చూడాలని అన్నారు. మనం ఎటువంటి దరఖాస్తులను తిరస్కరించినా తగిన కారణాలు తెలియజేయాలని అన్నారు.
ప్రతి గ్రామంలో పి.ఎం.ఈ.జి.పి, కేంద్ర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి గ్రామం నుంచి దరఖాస్తులు స్వీకరించి స్క్రూటినీ చేయించాలని అన్నారు.
రేషన్ షాపులకు అవసరమైన మేర సన్న బియ్యం స్టాక్ తమ దగ్గర ఉందని, ప్రతి నెలా ఎం.ఎల్.ఎస్. పాయింట్ నుంచి రేషన్ షాప్ లకు తరలించాలని అన్నారు. ప్రతి రేషన్ షాపు ఒకటో తేదీ నుంచి సన్న బియ్యం రేషన్ పంపిణీ చేయాలని అన్నారు.



ఖమ్మం జిల్లాలో ప్రత్యేకంగా పిల్లలకు ఆంగ్ల భాష పరిజ్ఞానం పెరగాలని 64 వి కేన్ లర్న్ ఇంగ్లీష్ ల్యాబ్స్ ప్రారంభించామని అన్నారు. పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో 50 కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేసినట్లు అన్నారు. ఖమ్మం జిల్లాలో అంధులకు ప్రత్యేక పాఠశాల ఏర్పాటుకు కృషి చేయాలని కలెక్టర్, ఎంపిని కోరారు. జిల్లాలో ఉన్న 20 భవిత సెంటర్లకు దివ్యాంగులను రవాణా చేసేందుకు కూడా ఏదైనా సపకారం అందించాలని కలెక్టర్ కోరారు.
మహిళా సంఘాల ద్వారా కలెక్టరేట్, బస్టాండ్ వంటి జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో స్త్రీ టీ స్టాల్ ఏర్పాటు చేశామని, అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయాల వద్ద మహిళా సంఘాలతో జిరాక్స్ షాపుల ఏర్పాటు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మహిళా సంఘాలు ఉత్పత్తి చేసే పదార్థాలకు బ్రాండింగ్, మార్కెటింగ్ కల్పించేందుకు మహిళా మార్ట్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి అవసరమైన భూసేకరణ పూర్తి చేశామని అన్నారు.
సమీక్ష లో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ తనికెళ్ళ నుండి కొణిజర్ల, పల్లిపాడు, వైరా మీదుగా రోడ్డు వైడ్నింగ్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తున్నందున అవసరమైన చోట అదనపు రేషన్ షాపులను ఏర్పాటు చేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల క్రింద మంజూరు చేసిన పనులను పాఠశాలలు పునః ప్రారంభ సమయం కంటే ముందు పూర్తి చేయాలని అన్నారు.
సింగరేణి మండలంలో గాంధీపురం కేంద్రంగా అదనపు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. వైరా ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు.
జిల్లాలో ప్రజల సంక్షేమ కోసం గ్రౌండ్ చేసిన వివిధ పథకాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను పూర్తి స్థాయిలో తెప్పించుకునేందుకు కృషి చేయాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.